సంపుటి : 18
సంచిక : 160
Vol : 18
Issue : 160

RNI NO: TEL/TEL/2009/28544

తెలంగాణ & ఆంధ్రప్రదేశ్

# పీపుల్స్ డైరీ

సమగ్ర వార్తా దినపత్రిక

విలువలతో కూడిన నిఖార్సయిన జర్నలిజం

Editor : KONDAPARTHI KIRAN
CELL : 9493019044


వరంగల్, శుక్రవారం 21 ఆగస్టు 2026
Warangal, Friday 21 August 2026

పేజీలు : 08
వెల రూ : 4-00

Pages : 08
Price : 4-00

Published From Warangal : Circulated in Hyderabad, Rangareddy, Warangal, Khammam, Nalgonda, Medak, Karimnagar, Nizamabad & TG All Districts








## ఆశలకు అడ్డా...
## అవకాశాలకు ఆకాశం..

- జీవన ప్రమాణాల్లో భాగ్యనగరం టాప్
- అన్ని రంగాల్లో సమతుల్యత
- క్వాలిటీ ఆఫ్ లైఫ్‌లో నంబర్ వన్..
- మెట్రో నగరాలను వెనక్కి నెట్టిన భాగ్యనగరం

**పీపుల్స్‌డైరీ–హైదరాబాద్ :** ప్రపంచ నగరాలతో పోటీ పడుతున్న హైదరాబాద్ మరో ఘనతను సొంతం చేసుకుంది. దేశంలోని ప్రధాన మెట్రో నగరాలతో పోలిస్తే హైదరాబాద్ క్వాలిటీ ఆఫ్ లైఫ్‌లో ముందంజలో నిలిచింది. అంతర్జాతీయ డేటా సంస్థ నంబియో తాజా సర్వే ప్రకారం.. భారత్‌లోని ప్రముఖ నగరాల్లో హైదరాబాద్ అత్యుత్తమ క్వాలిటీ ఆఫ్ లైఫ్ స్కోరును సాధించింది. ఐటీ హబ్‌గా పేరున్న బెంగళూరు, దేశ రాజధాని ఢిల్లీ, ఆర్థిక రాజధాని ముంబైని వెనక్కి నెట్టి 171.09 స్కోరుతో భాగ్యనగరం అగ్రస్థానంలో నిలిచింది. హైదరాబాద్ జీవన ప్రమాణాల్లో ముందుండటానికి ప్రధాన కారణాల్లో జీవన వ్యయం అందుబాటులో ఉండటం ఒకటిగా సర్వే విశ్లేషణలో తేలింది. ముఖ్యంగా ఢిల్లీ, ముంబై వంటి నగరాలతో పోలిస్తే హైదరాబాద్‌లో ఇళ్ల అద్దెలు, రోజువారీ అవసరాల ఖర్చులు కొంత తక్కువగా ఉంటాయి. దీంతో ఉద్యోగులు తమ ఆదాయంలో ఎక్కువ భాగాన్ని ఇతర అవసరాలు, (మిగతా 2లో...)



## చినుకు కినుక


- రైతన్నల్లో పెరుగుతున్న ఆందోళన..
- ఆగస్టు ఆదుకుంటుందన్న నమ్మకం
- అనేక జిల్లాల్లో లోటు వర్షపాతం
- రానున్న పదిరోజులపై అన్నదాత ఆశ
- పెరుగుతున్న సాధారణ ఉష్ణోగ్రతలు

**పీపుల్స్‌డైరీ–హైదరాబాద్ :** తెలంగాణలో వానాకాలం పంట సాగు కీలక దశకు చేరుకుంటున్న వేళ వాతావరణంలో భిన్న పరిస్థితులు రైతులను ఆందోళన కలిగిస్తున్నాయి. రాష్ట్రంలోని పలు జిల్లాల్లో సాధారణం కంటే ఉష్ణోగ్రతలు అధికంగా నమోదవుతుండగా.. మరోవైపు కొన్ని ప్రాంతాల్లో రుతుపవన వర్షాల లోటు ఉంది. ముఖ్యంగా తొమ్మిది జిల్లాల్లో అధిక ఉష్ణోగ్రతలు, వర్షాభావ పరిస్థితులు నెలకొనడం వ్యవసాయ రంగాన్ని కలవరపెడుతోంది. సాగు విస్తీర్ణం పెరుగుతున్న సమయంలో నేలలో తేమ, పంటల ఆరోగ్యం, సాగునీటి అవసరాలపై ఈ పరిస్థితులు ప్రభావం చూపే అవకాశం ఉంది.

(మిగతా 2లో...)

## ఆ పథకాలపై విధించిన స్టే తొలగించలేం..

- కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలపై సర్కార్‌కు షాక్
- నిధుల దుర్వినియోగం జరుగుతోంది..
- ఉచిత పథకాలతో ఆర్థిక వ్యవస్థకు ప్రమాదం
- ప్రభుత్వ అఫిడవిట్‌పై హైకోర్టు సీరియస్




## మంటెక్కిన తీపి
## పెరిగిన పంచ‘ధర’

- రికార్డు స్థాయికి చేరిన రేట్లు..
- సామాన్యుడిపై మోయలేని భారం!
- వర్షాభావంతో తగ్గిన ఉత్పత్తి..
- చెరకును ఇథనాల్ తయారీకి మరలింపు...

**పీపుల్స్‌డైరీ–హైదరాబాద్ :** వినాయక చవితి, దసరా, దీపావళి.. వరుస పండగల వేళ సామాన్యుడికి పంచదార ధరలు చుక్కలు చూపిస్తున్నాయి. దేశంలో మార్కెట్ అవసరాలకు సరిపడా స్టాక్ లేకపోవడం, మరోపక్క రాబోయే పండగల సీజన్‌లో వినియోగం విపరీతంగా పెరగనుండటంతో చెక్కర ధరలు మునుపెన్నడూ లేనంత రికార్డు స్థాయికి చేరాయి. ఈ పరిణామం మధ్యతరగతి గృహిణులతో పాటు వ్యాపారులను తీవ్ర ఆందోళనకు గురిచేస్తోంది. పరిస్థితి చేజారకముందే రంగంలోకి దిగిన కేంద్ర ప్రభుత్వం, మార్కెట్లో కృత్రిమ కొరతను అరికట్టేందుకు అత్యవసర చర్యలకు శ్రీకారం చుట్టింది.

ధరల మంటకు చెక్ పెట్టేందుకు కేంద్ర వినియోగదారుల వ్యవహారాల మంత్రిత్వ శాఖ కీలక నిర్ణయం తీసుకుంది. ఇకపై నెలకు 10 మెట్రిక్ టన్నుల కంటే ఎక్కువ పంచదారను వినియోగించే (మిగతా 2లో...)



## బావిలోకి దూసుకెళ్లిన కారు



### ఒకే కుటుంబంలో నలుగురు మృతి
### సిద్ధిపేట జిల్లా దుబ్బాకలో విషాదం

**పీపుల్స్‌డైరీ–దుబ్బాక(సిద్ధిపేట జిల్లా) :** సిద్ధిపేట జిల్లాలో విషాదకర ఘటన చోటుచేసుకుంది. బావిలోకి కారు దూసుకెళ్లిన ఘటనలో నలుగురు మృతి చెందారు. ఈ ఘోర ప్రమాదం దుబ్బాక మండలం అప్పనపల్లి గ్రామ శివారులో చోటు చేసుకుంది. మృతులంతా ఒకే కుటుంబానికి చెందిన వారిగా గుర్తించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. దుబ్బాక మండలంలోని బల్వంతాపూర్ గ్రామానికి చెందిన దండుగల రాజు, భాగ్య దంపతులకు కుమారుడు నిహాన్ష్,

(మిగతా 2లో...)

## పామాయిల్‌తో విజయ విప్లవం

- హైదరాబాద్‌లో నూనెలకు మెగా ప్యాకింగ్ ప్లాంట్
- వంటనూనెలకు భారీ ఊతం
- గణనీయంగా పెరుగుతున్న అయిల్‌పామ్‌తో కీలక నిర్ణయం

2లో





## అప్పుడు చారి...
## ఇప్పుడు రేవూరి టార్గెట్

- సీట్ల కోసం ఎవరినైనా బాధపెట్టే నైజం...
- సీఎం ప్రకటనతో కొండా కుటుంబం ఆశలు తలకిందులు
- అందుకే సంచలన కామెంట్స్‌తో సుష్మిత దూకుడు
- పార్టీలు మారినా తీరు మారదా...?
- గతంలో భూపాలపల్లి... ఇప్పుడు పరకాల కోసం పట్టు...

2వ పేజీలో..



# అప్పుడు చారి... ఇప్పుడు రేవూరి టార్గెట్...

- అప్పుడు చారి.. ఇప్పుడు రేవూరి టార్గెట్...
- సీట్ల కోసం ఎవరినైనా బాధపెట్టే నైజం...
- సీఎం ప్రకటనతో కొండా కుటుంబం ఆశలు తలకిందులు
- అందుకే సంచలన కామెంట్స్‌తో సుష్మిత దూకుడు
- పార్టీలు మారిన తీరు మారదా...?
- గతంలో భూపాలపల్లి... ఇప్పుడు పరకాల కోసం పట్టు...

**పీపుల్స్‌డైరీ–వరంగల్ :** కాంగ్రెస్ పార్టీలో అంతర్గత విభేదాలు మరోసారి బయటపడ్డాయి. కొండా సుష్మిత చేసిన వివాదాస్పద వ్యాఖ్యలు ఇప్పుడు పార్టీలోనే కాకుండా రాష్ట్రవ్యాప్తంగా హాట్ టాపిక్ గా మారాయి. ఆమె వ్యాఖ్యల వెనుక ఉన్న అసలు కారణం పరకాల అసెంబ్లీ టికెట్ అని స్పష్టంగా అవగతమవుతోంది. ముఖ్యమంత్రి చేసిన ఒకే ఒక్క ప్రకటనతో ఈ రగడకు కారణభూతంగా మారింది.

**సీఎం ప్రకటనతో ఆశలు అడియాశలు...**

ఈ నెల 16వ తేదీన పరకాల నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవ సభకు ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సభలో ఆయన పరకాల రాజకీయాలపై కీలక వ్యాఖ్యలు చేశారు. వేదికపై ఉన్న పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డిని ఉద్దేశించి మాట్లాడుతూ.. "వచ్చే ఎన్నికల్లో కూడా పరకాల కాంగ్రెస్ అభ్యర్థి రేవూరి ప్రకాశ్ రెడ్డే. ఆయనకే మళ్లీ టికెట్ ఇస్తాం" అని బహిరంగంగా ప్రకటించారు.

ముఖ్యమంత్రి స్థాయి వ్యక్తి బహిరంగ సభలో ఇలా ప్రకటించడంతో పరకాల టికెట్ ఆశిస్తున్న నేతలకు గట్టి షాక్ తగిలింది. ముఖ్యంగా పరకాల టికెట్ పై ఎన్నో ఆశలు పెట్టుకున్న కొండా కుటుంబానికి ఇది మింగుడుపడని విషయంగా మారింది. సీఎం ప్రకటన చేసిన రోజు నుండే కొండా సుష్మిత అసంతృప్తితో వ్యాఖ్యలు చేస్తున్నారని పార్టీ వర్గాలు చెబుతున్నాయి.

**టికెట్ కోసం నాలుగు సార్లు పార్టీలు మారిన ఫ్యామిలీ..**

కొండా మురళి, కొండా సురేఖ దంపతుల రాజకీయ చరిత్రను గమనిస్తే పార్టీలు మారడం వారికి కొత్త కాదని తెలు స్తోంది. వీరి రాజకీయ ప్రయాణం కాంగ్రెస్ పార్టీతోనే మొదలైంది. తర్వాత వైఎస్ రాజ శేఖర్ రెడ్డి మరణం అనంతరం కాంగ్రెస్ ను వీడి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. కొంతకాలం తర్వాత 2013లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని వీడి మళ్లీ కాం గ్రెస్ పార్టీలోకి వచ్చారు. కాంగ్రెస్ లో ఆశించిన స్థాయిలో ప్రాధాన్యత దక్కకపో వడంతో 2014 ఎన్నికలకు ముందు కాం గ్రెస్ ను వీడి భారత రాష్ట్ర సమితిలో (అప్పటి తెరాస)చేరారు. అక్కడ కూడా టికెట్ దక్కకపోవడంతో మళ్లీ బీఆర్ఎస్‌ను వీడి కాంగ్రెస్ పార్టీలోకి వచ్చారు.

అంటే వారి ప్రయాణం.. కాంగ్రెస్ నుండి వైఎస్ఆర్ కాంగ్రెస్ కి, వైఎస్ఆర్ కాంగ్రెస్ నుండి మళ్లీ కాంగ్రెస్ కి, కాంగ్రెస్ నుండి బీఆర్ఎస్ కి, బీఆర్ఎస్ నుండి మళ్లీ కాంగ్రెస్ కి సాగింది. నాలుగు సార్లు పార్టీలు మారినా వారి ప్రధాన డిమాండ్ మాత్రం ఒక్కటే.. కూతురు కొండా సుష్మితకు ఎమ్మెల్యే టికెట్ ఇవ్వాలని. ఏ పార్టీలోకి వెళ్లినా ఈ ఒక్క డిమాండ్ ను మాత్రం వారు వదలలేదని రాజకీయ పరిశీలకులు చెబుతున్నారు.

**సిట్టింగ్ ఎమ్మెల్యే ఉన్నా వదలని తీరు...**

కొండా కుటుంబం తీరుకు ఇది



నిదర్శనం అని చెప్పడానికి భూపాలపల్లి ఎపిసోడ్ ఒక ఉదాహరణ. బీఆర్ఎస్ పార్టీలో ఉన్న సమయంలో వారు భూపాలపల్లి టికెట్ కోసం తీవ్రంగా ప్రయత్నించారు. అప్పట్లో భూపాలపల్లిలో సిరికొండ మధుసూదనాచారి సిట్టింగ్ ఎమ్మెల్యేగా ఉన్నారు. ఆయన తెలంగాణ తొలి శాసనసభ స్పీకర్ గా కూడా పని చేశారు. అలాంటి సీనియర్ నేత సిట్టింగ్ లో ఉండగానే కొండా కుటుంబం తమ కూతురు సుష్మితకు భూపాలపల్లి టికెట్ ఇవ్వాలని బీఆర్ఎస్ అధిష్టానంపై తీవ్ర ఒత్తిడి తెచ్చింది. దీంతో సిట్టింగ్ ఎమ్మెల్యే అయిన మధుసూదనాచారి తీవ్ర మనోవేదనకు గురయ్యారని, ఆయనకు పార్టీలోనే ఇబ్బందికర పరిస్థితులు ఎదురయ్యాయని అప్పట్లో పెద్ద ఎత్తున చర్చ జరిగింది.

అప్పుడు భూపాలపల్లిలో సిట్టింగ్ ఎమ్మెల్యేను ఇబ్బంది పెట్టిన తీరు.. ఇప్పుడు పరకాలలో రిపీట్ అవుతోందా అనే చర్చ మొదలైంది. అప్పుడు మధుసూదనాచారి, ఇప్పుడు రేవూరి ప్రకాశ్ రెడ్డి.. టార్గెట్ మారింది కానీ తీరు మారలేదని కాంగ్రెస్ శ్రేణులే చెబుతున్నాయి.

**పరకాలపై ప్రత్యేక దృష్టి....**

భూపాలపల్లి టికెట్ దక్కకపోవడంతో కొండా కుటుంబం తన దృష్టిని పరకాలపై పెట్టింది. కొండా సుష్మిత ఏకంగా తన ఇన్ స్టాగ్రామ్ ఖాతాలో ఆస్పిరింగ్ ఎమ్మెల్యే పరకాల అని పెట్టుకుని విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తున్నారు. పరకాల నియోజకవర్గంలో పర్యటిస్తూ తనకే టికెట్ వస్తుందని ధీమా వ్యక్తం చేస్తున్నారు. ఇలాంటి తరుణంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పరకాల టికెట్ రేవూరికే అని తేల్చి చెప్పడంతో కొండా కుటుంబం ప్రణాళికలన్నీ తలకిందులయ్యాయి. ఈ ఫ్రస్టేషన్ తోనే కొండా సుష్మిత వివాదాస్పద వ్యాఖ్యలు చేస్తున్నారని, దీని వల్ల పార్టీకి నష్టం జరుగుతోందని కాంగ్రెస్ నేతలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.


ప్రస్తుతం పరకాల రాజకీయం రసవత్తరంగా మారింది. ముఖ్యమంత్రి ప్రకటనతో టికెట్ రేసు ముగిసిందా.. లేక కొండా కుటుంబం మరోసారి తన పంథాను కొనసాగిస్తుందా.. అనేది వేచి చూడాల్సి ఉంది.

# ఆశలకు అడ్డా.. అవకాశాలకు ఆకాశం...

(మొదటి పేజీ తరువాయి)

పొదుపు, జీవనశైలికి వినియోగించు కునే అవకాశం ఉంటుందని సర్వే వెల్లడైంది. ఆదాయానికి వస్తువులు–సేవల ధరలకు మధ్య ఉన్న సమతుల్యత హైదరాబాద్ ప్రజలకు అధిక కొనుగోలు శక్తిని కల్పిస్తోందని రిపోర్టులో చెప్పారు.

సొంత ఇల్లు, ఫ్లాట్ కొనుగోలు విషయంలోనూ హైదరాబాద్ ఇతర మెట్రో నగరాల కంటే కొంత అనుకూలంగా ఉందని నివేదిక పేర్కొంటోంది. ఆదాయంతో పోలిస్తే ఇళ్ల ధరల నిష్పత్తి తక్కువగా ఉండటం వల్ల మధ్యతరగతి కుటుంబాలకు సొంతింటి కల సాకారం చేసుకునే



అవకాశం మెరుగ్గా ఉందన్నారు. వైద్య సేవలు కూడా హైదరాబాద్ నగరాన్ని టాప్ ప్లేస్‌లో నిలిపాయి. నగరంలో ఉన్న సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్స్, స్పెషలిస్టు డాక్టర్లు, అధునాతన చికిత్సా సదుపాయాలు వివిధ వర్గాల ప్రజలకు వైద్య భరోసాను అందిస్తున్నాయన్నారు. ఐటీ, ఫార్మా, వైద్య రంగాల విస్తరణతో నగరంలో ఉద్యోగ, ఆర్థిక అవకాశాలు కూడా పెరిగాయని చెప్పారు.

క్వాలిటీ ఆఫ్ లైఫ్ అంటే కేవలం అధిక ఆదాయం మాత్రమే కాదని నంబియో రిపోర్ట్ స్పష్టం చేస్తోంది. ఒక నగరంలో ప్రజలు ఎంత సురక్షితంగా, ఆరోగ్యంగా, ప్రశాంతంగా, సౌకర్యవంతంగా జీవించగలుగు తున్నారనే అంశాలను కలిపి జీవన ప్రమాణాలను అంచనా వేశారు. నంబియో రేటింగ్‌లో హైదరాబాద్ 171.09 స్కోరుతో అగ్రస్థానంలో ఉండగా.. బెంగళూరు 126.03, ఢిల్లీ 87.53, ముంబై 86.56 స్కోర్లతో ఆ తర్వాతి స్థానాల్లో నిలిచాయి. వేగంగా అభివృద్ధి చెందుతున్నప్పటికీ జీవన వ్యయం, మౌలిక సదుపాయాలు, వైద్య సేవలు, కొనుగోలు శక్తి వంటి అంశాల్లో సమతుల్యత కొనసాగించడం హైదరాబాద్‌కు కలిసొచ్చినట్లు ఈ ర్యాంకింగ్ సూచిస్తోంది.

# మంటెక్కిన తీపి ధరలు

(మొదటి పేజీ తరువాయి)

లేదా విక్రయించే పెద్ద వ్యాపారులు, పరిశ్రమలు తమ వద్ద కేవలం 15 రోజులకు సరిపడా నిల్వలను మాత్రమే ఉంచుకోవాలని స్పష్టం చేసింది. గతంలో ఈ నిల్వల పరిమితి 30 రోజులుగా ఉండేది. అయితే ధరలు ఏమాత్రం తగ్గకపోవడంతో ఈ నిబంధనను మరింత కఠినతరం చేశారు. కొత్తగా విధించిన ఈ నిబంధనలు సెప్టెంబర్ 1వ తేదీ నుంచి అమలులోకి వచ్చి, నవంబర్ 30 వరకు అమల్లో ఉంటాయని ప్రభుత్వం స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది.

**రికార్డు స్థాయికి చేరిన రేట్లు.. సామాన్యుడిపై మోయలేని భారం!**

గత కొద్ది రోజులుగా బహిరంగ మార్కెట్లో చక్కెర ధరలు దాదాపు 10 శాతం వరకు పెరిగాయి. ఏడాది క్రితం క్వింటాల్ పంచదార మిల్లు ధర సుమారు రూ.3,900 ఉండగా, ప్రస్తుతం అది ఏకంగా రూ.5,400 నుండి రూ.5,500 స్థాయికి చేరడం పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతోంది. కేవలం మిల్లుల దగ్గరే కాకుండా, మన ఇంటికి దగ్గర్లో ఉండే కిరాణా షాపుల్లోనూ కేజీ నిత్యావసర చక్కెర రేటు 13 శాతానికి పైగా పెరిగి రూ.52 దాటిపోయింది. దీంతో పండగల సీజన్‌లో స్వీట్లు, పిండివంటలు తయారు చేసుకునే సామాన్యుడి బడ్జెట్ తలకిందులయ్యే పరిస్థితి ఏర్పడింది.

**వర్షాభావం దెబ్బకు తగ్గిన దిగుబడి..**

ఈ ఏడు చెరకు పండించే ప్రధాన ప్రాంతాల్లో వర్షపాతం సక్రమంగా లేకపోవడం, వాతావరణంలో వచ్చిన మార్పుల వల్ల దిగుబడి బాగా తగ్గిపోయింది. అక్టోబర్ 1 నుంచి ప్రారంభమయ్యే కొత్త సీజన్‌కు అవసరమైన పంచదార నిల్వలు దేశీయ అవసరాల కంటే తక్కువగా ఉండే అవకాశం ఉందని మార్కెట్ నిపుణులు అంచనా వేస్తున్నారు.

చక్కెర ధరల పెరుగుదలలో ప్రధానంగా కనిపిస్తున్న కారణం చెరకును ఇథనాల్ తయారీకి మళ్లించడం. ముడి చమురు దిగుమతులపై ఆధారపడటాన్ని తగ్గించడంతో పాటు పెట్రోల్‌లో 20 శాతం ఇథనాల్ కలపాలన్న లక్ష్యాన్ని చేరుకోవడానికి కేంద్రం ఇథనాల్ ఉత్పత్తిని భారీగా పెంచింది. 2025 మధ్య నాటికి దేశంలో 499 కేంద్రాల్లో ఇథనాల్ ఉత్పత్తి జరుగుతోంది. ఏడాదికి సుమారు 1,822 కోట్ల లీటర్ల ఇథనాల్ తయారు చేసే సామర్థ్యానికి పెరిగింది.

అయితే ఇథనాల్ కోసం చెరకు మళ్లించడం ఒక్కటే జరిగితే.. ప్రభుత్వం మరో మార్గంలో చక్కెర సరఫరాను సర్దుబాటు చేయగలిగేది. కానీ ఈసారి మరో సమస్య కూడా వచ్చింది. అదే చెరకు ఉత్పత్తి తగ్గిపోవడం. కొన్ని ప్రాంతాల్లో చెరకు పంట దిగుబడి తగ్గింది. కొన్ని చోట్ల కొన్ని రకాల వైరస్‌లతో పంట దిగుబడి గణనీయంగా తగ్గింది. మరికొన్ని చోట్ల కొన్ని వ్యాధుల కారణంగా చెరకు నుంచి వచ్చే చక్కెర పరిమాణం తగ్గింది.

దేశీయంగా సుమారు 50 లక్షల టన్నుల నిల్వలు అవసరం ఉండగా, ప్రస్తుతం మన దగ్గర ఉన్న ఆరంభ నిల్వలు కేవలం 32 నుండి 42 లక్షల టన్నుల మధ్యనే ఉండే అవకాశం ఉంది. స్వీట్లు, బిస్కెట్లు, బేకరీ ఉత్పత్తుల తయారీదారుల నుంచి విపరీతమైన డిమాండ్ వస్తున్న తరుణంలో, అక్రమ నిల్వలను అడ్డుకుని అందరికీ అందుబాటు ధరల్లో చక్కెర లభించేలా చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది.





# బావిలోకి దూసుకెళ్లిన కారు

(మొదటి పేజీ తరువాయి)

కుమార్తె శాన్విక సంతానం. వీరు పని మీద సిద్దిపేట వెళ్లగా.. బుధవారం అర్ధరాత్రి తర్వాత కారులో స్వగ్రామానికి బయల్దేరారు.

అయితే అప్పనపల్లి శివారుకు రాగానే.. వీరు ప్రయాణిస్తున్న కారు అదుపుతప్పి రహదారి పక్కనే ఉన్న బావిలోకి దూసుకెళ్లింది. అటుగా వెళ్తున్న వారు గమనించి వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. ఆ తర్వాత పోలీసులు అగ్ని మాపక సిబ్బంది సహాయంతో వారిని వెలికితీసే ప్రయత్నం చేశారు. జేసీబీతో బావిలో నుంచి కారును బయటకు తీయగా.. అప్పటికే నలుగురు మృతి చెందారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాలను దుబ్బాక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఒకే కుటుంబానికి చెందిన నలుగురు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోవటంతో వారి కుటుంబంలో, బల్వంతాపూర్ గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

# చినుకు కినుక...

(మొదటి పేజీ తరువాయి)

సూర్యాపేట, నల్గొండ, ఖమ్మం, మహబూబాబాద్, నారాయణపేట, జనగామ, జోగులాంబ గద్వాల, భద్రాద్రి కొత్తగూడెం, యాదాద్రి భువనగిరి జిల్లాల్లో సాధారణం కంటే అధిక ఉష్ణోగ్రతలతో పాటు వర్షపాతం లోటు నమోదవుతోంది.

ఈ జిల్లాల్లో వర్షాలు ఆశించిన స్థాయిలో కురవకపోవడంతో నేలలో తేమ తగ్గే పరిస్థితి ఏర్పడుతోంది. అదే సమయంలో ఉష్ణోగ్రతలు పెరగడం వల్ల భూమిలోని తేమ ఆవిరైపోయే వేగం మరింత పెరిగే అవకాశం ఉందని వ్యవసాయ నిపుణులు హెచ్చరిస్తున్నారు. రాష్ట్రంలోని మొత్తం 13 జిల్లాల్లో సగటు గరిష్ఠ ఉష్ణోగ్రతలు 33 డిగ్రీల సెల్సియస్ కంటే ఎక్కువగా నమోదయ్యాయి. వీటిలో హైదరాబాద్, పెద్దపల్లి, వరంగల్, వనపర్తి జిల్లాల్లోనూ 33 డిగ్రీలు అంతకంటే ఎక్కువ ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి.

జూలై రెండో అర్ధభాగంలో వర్షాలు కొంత మెరుగుపడటంతో రాష్ట్రవ్యాప్తంగా సాగు పనులు వేగం పుంజుకున్నాయి. దీంతో పంటల విస్తీర్ణం గణనీయంగా పెరిగింది. అయితే ప్రస్తుతం వివిధ పంటలు ఎదుగుదల దశల్లో ఉన్నాయి. ఈ దశలో సరైన తేమ అందకపోతే మొలక, మొక్క ఎదుగుదల, పూత, కాయల ఏర్పాటుపై ప్రతికూల ప్రభావం పడే అవకాశం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. అధిక ఉష్ణోగ్రతలు, తక్కువ వర్షపాతం వల్ల నేలతో పాటు పంట మొక్కల్లోనూ తేమ వేగంగా తగ్గుతుందని అంటున్నారు. రానున్న రెండు వారాల్లో వర్షాలు కురవకపోతే పంటలపై ఒత్తిడి మరింత పెరిగే అవకాశం ఉందని హెచ్చరిస్తున్నారు. ఎల్‌నినో ప్రభావంతో ఉష్ణోగ్రతలు సాధారణం కంటే ఎక్కువగా ఉండే పరిస్థితులు ఏర్పడుతున్నాయని కూడా నిపుణులు చెబుతున్నారు.

# ఆ పథకాలపై విధించిన స్టే తొలగించలేం...

- కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలపై సర్కార్‌కు షాక్
- నిధుల దుర్వినియోగం జరుగుతోంది..
- ఉచిత పథకాలతో ఆర్థిక వ్యవస్థకు ప్రమాదం
- ప్రభుత్వ అఫిడవిట్‌పై హైకోర్టు సీరియస్



**పీపుల్స్‌డైరీ–హైదరాబాద్ :** కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాల అమలుపై గతంలో విధించిన మధ్యంతర స్టేను ఎత్తివేయడానికి తెలంగాణ హైకోర్టు నిరాకరించింది. ఆ పథకాల చట్టబద్ధతపై దాఖలైన పిటిషన్ విచారణ సందర్భంగా హైకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. నిధుల దుర్వినియోగం జరుగుతోందని.. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై డేంజర్ బెల్స్ మోగుతున్నాయని కోర్టు స్పష్టం చేసింది. కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాల చట్టబద్ధత విషయంలో దాఖలైన పిటిషన్ పై గురువారం కూడా విచారణ సాగింది.

ఆగస్టు 19 న ప్రభుత్వం ఇచ్చిన అఫిడవిట్ ను పరిశీలించిన ధర్మాసనం.. అందులో సరైన వివరాలు లేవని పేర్కొంది. ఉచిత పథకాలకు నిధులు కేటాయించడం మూలంగా పదవీవిరమణ అనంతరం ఉద్యోగులకు బెనిఫిట్స్ కూడా అందటం లేదని.. అందుకే ఫించన్లు, బెనిఫిట్స్ అందక చాలామంది కోర్టును ఆశ్రయిస్తున్నారని హైకోర్టు అభిప్రాయపడింది. ప్రజల ట్యాక్స్ లతో వచ్చే డబ్బును ఉచిత పథకాలకు వాడటం న్యాయమేనా..? అని హైకోర్టు ప్రశ్నించింది. ప్రభుత్వం దాఖలు చేసిన కౌంటర్ లో సరైన వివరాలు లేవని, పూర్తి వివరాలతో కౌంటర్ వేయాలని ఏఏజీకి ఆదేశాలు జారీ చేసింది.

# పామాయిల్‌తో విజయ విప్లవం

- హైదరాబాద్‌లో నూనెలకు మెగా ప్యాకింగ్ ప్లాంట్
- వంటనూనెలకు భారీ ఊతం
- గణనీయంగా పెరుగుతున్న అయిల్‌పామ్‌తో కీలక నిర్ణయం

**పీపుల్స్‌డైరీ–హైదరాబాద్ :** తెలంగాణలో ఆయిల్ పామ్ సాగు పెరుగుతోంది. అధిక ఆదాయాన్ని ఇచ్చే పంట కావటంతో చాలా మంది రైతులు ఆయిల్ పామ్ సాగు వైపు మట్నుగ్గుచూపుతున్నారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం వంటనూనెల ఉత్పత్తి, ప్యాకేజింగ్ సామర్థ్యాన్ని భారీగా పెంచేందుకు నడుం బిగించింది. ప్రస్తుతం మార్కెట్‌లో ఉన్న విజయ బ్రాండ్ వంటనూనెల ఉత్పత్తిని దాదాపు రెట్టింపు చేయాలని డిసైడ్ అయింది. ఇందులో భాగంగా ఆయిల్‌ఫెడ్ ఆధ్వర్యంలో హైదరాబాద్ శివరాంపల్లిలో రూ.27 కోట్ల వ్యయంతో మెగా ఆయిల్ ప్యాకేజింగ్ ప్లాంట్ నిర్మిస్తున్నారు. నిర్మాణ పనులు పూర్తిచేసి త్వరలోనే దీనిని అందుబాటులోకి తీసుకురావాలని తెలంగాణ ప్రభుత్వం భావిస్తోంది.

తెలంగాణలో ప్రస్తుతం సుమారు 3.2 లక్షల ఎకరాల్లో ఆయిల్‌పామ్ సాగవుతోంది. ఈ పంట విస్తీర్ణం మరింత పెరుగుతున్న కొద్దీ ఆయిల్‌పామ్ గెలల లభ్యత కూడా పెరగనుంది. గెలలను శుద్ధి చేసి ముడి పామాయిల్‌గా మార్చేందుకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని అప్పారావుపేట, అశ్వరావుపేటతో పాటు సిద్దిపేట జిల్లా నర్మెటలో ఆయిల్‌పామ్ కర్మాగారాలను ఇప్పటికే ఏర్పాటు చేశారు. ముడి నూనె ఉత్పత్తి పెరుగుతున్న నేపథ్యంలో దానిని శుద్ధి చేసి వినియోగదారులకు అందించేందుకు రిఫైనరీలు, ఆధునిక ప్యాకేజింగ్ కేంద్రాల అవసరం ఏర్పడింది.

ప్రస్తుతం హైదరాబాద్ నగరంలో రోజుకు 34 టన్నుల సామర్థ్యంతో పనిచేసే ఒక వంటనూనెల ప్యాకేజింగ్ ప్లాంట్ మాత్రమే ఉంది. రాష్ట్రంలోని ఆయిల్‌పామ్ కర్మాగారాల నుంచి ముడి నూనె సరఫరా పెరుగుతుండటంతో ఈ సామర్థ్యం సరిపోదనే అంచనాకు ప్రభుత్వం వచ్చింది. అందుకే అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో భారీ సామర్థ్యం కలిగిన కొత్త ప్యాకేజింగ్ యూనిట్‌ను ఏర్పాటు చేసేందుకు సిద్ధమైంది. శివరాంపల్లి మెగా ప్లాంట్ గంటకు 200 టన్నుల ప్యాకేజింగ్ సామర్థ్యంతో పనిచేయనుంది. ఆధునిక ఆటోమేషన్ వ్యవస్థను వినియోగించనుండటంతో మానవ ప్రమేయం అత్యల్పంగా ఉండేలా ఏర్పాట్లు చేస్తున్నారు. నూనెను ప్యాకింగ్ చేయడం నుంచి ప్యాకేజింగ్ ప్రక్రియలోని ఇతర కీలక దశల వరకు యంత్రాల ఆధారంగా నిర్వహించేలా ప్లాంట్‌ను రూపొందిస్తున్నారు.

తెలంగాణలో ప్రస్తుతం ఏటా సుమారు 5 లక్షల టన్నుల వంటనూనెల వినియోగం జరుగుతుండగా.. ఇందులో ఆయిల్‌ఫెడ్ ఆధ్వర్యంలోని విజయ బ్రాండ్ పామాయిల్, పొద్దుతిరుగుడు, వేరుసెనగ, రైస్‌బ్రాన్, కొబ్బరి, అల్లం, దీపం నూనెలను ఉత్పత్తి చేసి విక్రయిస్తోంది. ప్రస్తుతం విజయ బ్రాండ్ ద్వారా సుమారు 34 వేల టన్నుల నూనెలను ఉత్పత్తి చేస్తున్నట్లు అధికారులు వెల్లడించారు. కొత్త మెగా ప్యాకేజింగ్ ప్లాంట్ అందుబాటులోకి వచ్చిన తర్వాత వచ్చే ఏడాది విజయ బ్రాండ్ నూనెల ఉత్పత్తిని 60 వేల టన్నులకు పెంచాలని టార్గెట్‌గా పెట్టుకున్నారు. భవిష్యత్తులో పామాయిల్ రిఫైనరీలు కూడా పూర్తిస్థాయిలో అందుబాటులోకి వస్తే విజయ వంటనూనెల ఉత్పత్తి సామర్థ్యాన్ని ఏకంగా లక్ష టన్నులకు చేర్చే ఛాన్స్ ఉంది.

పీపుల్స్ డైరీ

వరంగల్

శుక్రవారం, 21 ఆగస్టు 2026

సంపుటి : 18, సంచిక : 160



# పర్యావరణ పరిరక్షణలో భాగంగా సుజాత విద్యానికేతన్‌లో వన మహోత్సవం




**హసన్‌పర్తి, ఆగస్ట్ 20 (పీపుల్స్ డైరీ) :** పర్యావరణ పరిరక్షణలో భాగంగా 66వ డివిజన్ సుజాత విద్యానికేతన్ ఉన్నత పాఠశాలలో గురువారం వన మహోత్సవం నిర్వహించారు. పాఠశాల పర్యావరణ మిత్ర యూనిట్ (ఎన్‌జీసీ) ఆధ్వర్యంలో ప్రిన్సిపాల్ ఆకుతోట శాంతారామ్ కర్ణ నేతృత్వంలో మొక్కల పంపిణీ కార్యక్రమం జరిగింది. కార్యక్రమానికి హార్టికల్చర్ అధికారి లక్ష్మారెడ్డి ముఖ్యఅతిథిగా, మాజీ అటవీశాఖ అధికారి కాజీపేట పురుషోత్తం, యునైటెడ్ ఫోరం ఫర్ ఎన్విరాన్ మెంటల్ ప్రొటెక్షన్ జిల్లా అధ్యక్షుడు, 66వ డివిజన్ మాజీ కార్పొరేటర్ గురుమూర్తి శివకుమార్, వకుళాభరణం శ్రీనివాస్ గౌరవ అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా లక్ష్మారెడ్డి మాట్లాడుతూ.. సుజాత విద్యా నికేతన్ గత 35 ఏళ్లుగా విద్యార్థుల్లో పర్యావరణంపై అవగాహన కల్పిస్తూ మొక్కల పంపిణీ చేపట్టడం అభినందనీయమన్నారు. మొక్కలు నాటడమే కాకుండా వాటిని సంరక్షించే బాధ్యతను విద్యార్థులు తీసుకోవాలని సూచిం చారు. పాఠశాల విద్యార్థుల కోసం హార్టికల్చర్ శాఖ తరఫున 500 మొక్కలు అందజేసినట్లు తెలిపారు. కాజీపేట పురుషోత్తం మాట్లాడుతూ.. రాజ్యాంగంలోని ఆర్టికల్ 51(ఏ)(జీ) ప్రకారం పర్యావర ణాన్ని పరిరక్షించడం, అడవులు, వన్యప్రా ణులను కాపాడటం ప్రతి పౌరుడి ప్రాథమిక బాధ్యత అన్నారు. విద్యార్థులు మొక్కలు నాటి వాటి పుట్టినరోజులను నిర్వహిస్తూ వాటి సంరక్షణకు పూనుకోవాలని సూచించారు. అనంతరం మొక్కను నాటే విధానాన్ని విద్యార్థుల కు ప్రత్యక్షంగా వివరించారు. మాజీ కార్పొరేటర్ గురుమూర్తి శివకుమార్ మాట్లాడుతూ.. ప్రధాని నరేంద్ర మోదీ ఇచ్చిన 'అమ్మ పేరుతో ఒక మొక్క' పిలుపును స్ఫూర్తిగా తీసుకుని పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. సుజాత విద్యానికేతన్ 35 ఏళ్లుగా పర్యావరణహిత కార్యక్రమాలు నిర్వహిస్తూ ఏటా 500 మొక్కలను విద్యార్థులకు పంపిణీ చేయడం అభినందనీయమన్నారు. ప్రిన్సిపాల్ ఆకుతోట శాంతారామ్ కర్ణ మాట్లాడుతూ.. పాఠశాల ఎన్‌జీసీ ఆధ్వర్యంలో గత 35 ఏళ్లుగా పర్యావరణ పరిరక్షణ కార్యక్రమా లు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఇప్పటివరకు సుమారు 40 వేల మొక్కలు నాటి సంరక్షించినట్లు చెప్పారు. పర్యావరణ పరిరక్షణకు చేసిన సేవలకు పాఠశాలకు ఆరుసార్లు పర్యావరణ మిత్ర జాతీయ అవార్డు లభించిందన్నారు. భవిష్యత్తులో మట్టి వినాయక విగ్రహాల తయారీ, ఉచిత పంపిణీ, పేపర్ కైట్స్ డే, కాలుష్యరహిత దీపావళి తదితర కార్యక్రమాలను కొనసాగిస్తామని తెలిపారు. విద్యతో పాటు క్రమశిక్షణ, సంస్కారం, సమాజహితం పట్ల బాధ్యత కలిగిన ఉత్తమ పౌరులుగా విద్యార్థులను తీర్చిదిద్దుతామని పేర్కొన్నారు. అనంతరం అతిథుల చేతుల మీదుగా విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులకు మొక్కలు పంపిణీ చేశారు.కార్యక్రమంలో పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ గూడూరు లక్ష్మీనారాయణ, ఉపాధ్యాయులు ఏ. వెంకట్, నాగరాజు, పి. వెంకటేశ్వర్లు, ఈ. ప్రవీణ్, రాధాకుమారి, సబిహాబేగం, మానస, అరుణ, గీత, జి. సంధ్య, సిహెచ్. సంధ్య, జి. దేవిక, ఎల్. సరిత, స్వప్న, ప్రవళిక, లావణ్య, దివ్యరాణి, సుచిత్ర, స్వాతి తదితరులు పాల్గొన్నారు.

# రాజీవ్‌గాంధీ ఆశయాలను యువత కొనసాగించాలి




**హసన్ పర్తి, ఆగస్టు 20 (పీపుల్స్ డైరీ) :** మాజీ ప్రధాని, దివంగత రాజీవ్‌గాంధీ జయంతి వేడుకలను 65వ డివిజన్ ఎల్లాపూర్ గ్రామంలో కాంగ్రెస్ డివిజన్ అధ్యక్షుడు నేదునూరి సునీల్ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాజీవ్‌గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నేదునూరి సునీల్ మాట్లాడుతూ.. రాజీవ్‌గాంధీ 40 ఏళ్ల వయసులోనే దేశ ప్రధానిగా బాధ్యతలు చేపట్టి ఆధునిక భారత నిర్మాణానికి పునాదులు వేశారని అన్నారు. కంప్యూటర్లు, టెలికమ్యూనికేషన్ రంగాల అభివృద్ధికి ఆయన చేసిన కృషి దేశంలో సాంకేతిక విప్లవానికి దోహదపడిందన్నారు. యువతకు ప్రాధాన్యమిస్తూ 18 ఏళ్లకే ఓటు హక్కు కల్పించిన ఘనత రాజీవ్‌గాంధీకి దక్కుతుందని తెలిపారు. పంచాయతీరాజ్ వ్యవస్థను బలోపేతం చేయడం ద్వారా గ్రామీణ పాలనకు మరింత ప్రాధాన్యం కల్పించేందుకు కృషి చేశారని పేర్కొన్నారు. రాజీవ్‌గాంధీ ఆశయాలను నెరవేర్చే దిశగా యువత పనిచేయాలని సునీల్ పిలుపునిచ్చారు. సాంకేతికతను సద్వినియోగం చేసుకుంటూ దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని సూచించారు. దేశ సమైక్యత, అభివృద్ధి కోసం రాజీవ్‌గాంధీ చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు అయ్యల రామ్‌రెడ్డి, ఎర్ర ప్రకాష్, ఎల్లాపూర్ సీనియర్ నాయకులు భాషబోయిన కుమారస్వామి, నేదునూరి శ్రీనివాస్, మధుసూదన్‌రెడ్డి, భాషబోయిన ఆకాష్‌వర్మ, గ్రామ అధ్యక్షుడు బోదిరెడ్డి శ్రీకాంత్‌రెడ్డి, యూత్ అధ్యక్షుడు తంగేళ్లపల్లి వంశీ, మాజీ ఎంపీటీసీ కాలాదర్, వెంకటరంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రాజీవ్ గాంధీ ఆశయ సాధనకు కృషి చేయాలి-మంత్రి పొన్నం

- **ముల్కనూర్ లో ఘనంగా రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు**
- **మాజీ ప్రధాని చిత్రపటానికి ఘన నివాళి,**



**భీమదేవరపల్లి ఆగస్టు 20 (పీపుల్స్ డైరీ ) :** భారత మాజీ ప్రధాని, భారతరత్న స్వర్గీయ రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా హనుమకొండ జిల్లా, హుస్నాబాద్ నియోజకవర్గం, భీమదేవరపల్లి మండలంలోని ముల్కనూర్ అంబేద్కర్ చౌరస్తాలో నిర్వహించిన జయంతి వేడుకల్లో రాష్ట్ర రవాణా,బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి రాజీవ్ సేవలను గాంధీని స్మరించుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ... "దేశ భవిష్యత్తు యువత చేతుల్లోనే ఉందని విశ్వసించిన గొప్ప నాయకుడు రాజీవ్ గాంధీ అన్నారు.కేవలం 18 సంవత్సరాలకే ఓటు హక్కు కల్పించి,దేశ ప్రజాస్వామ్య నిర్మాణంలో యువతకు కీలక భాగస్వామ్యం అందిం చారు.భారతదేశాన్ని 21వ శతాబ్దంలోకి తీసుకెళ్లాలనే దూరదృష్టితో ఆయన సాంకేతిక, టెలికమ్యూనికేషన్ రంగాల్లో విప్లవాత్మకమైన మార్పులకు శ్రీకారం చుట్టారు.నేడు మనం అనుభవిస్తున్న డిజిటల్,ఐటీ పురోగతికి ఆనాడే ఆయన బలమైన పునాదులు వేశారు. గ్రామీణ భారత అభివృద్ధికి, స్థానిక సంస్థల బలోపేతానికి రాజీవ్ గాంధీ గారు ప్రత్యేక ప్రాధాన్యత ఇచ్చారు. 73వ,74వ రాజ్యాంగ సవరణల ద్వారా గ్రామ పంచాయతీలకు అధిక అధికారాలు, నిధులు కల్పించి పంచాయతీరాజ్ వ్యవస్థకు ప్రజాస్వామ్య బలాన్ని చేకూర్చారు.రాజీవ్ గాంధీ ఆలో చనలు, ఆశయాలు, ఆచరణలను స్ఫూర్తిగా తీసుకొని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం, యువత భవిష్యత్తు కోసం, గ్రామీణాభివృద్ధి కోసం నిరంతరం శ్రమిస్తోంది. ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లడమే రాజీవ్ గాంధీకి మనం అందించే నిజమైన నివాళి."అని మంత్రి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతి నిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అభివృద్ధి పేరిట ఇష్టం వచ్చి నట్లుగా ఇండ్లను కూల్చేస్తారా.!

- **మున్సిపల్ కమిషనర్ ని బదిలీ చేయాలి..**
- **పట్టణం లో అక్రమ లే అవుట్ల పై పట్టించుకునే పరిస్థితి లేదు...**
- **మున్సిపల్ పాలక వర్గానికి అధికారం శాశ్వతం కాదు అని గుర్తు పెట్టుకోవాలి.....**
- **బి ఆర్ యస్ పార్టీ నియోజకవర్గ నాయకులు అయిలేని మల్లికార్జున రెడ్డి....**



**హుస్నాబాద్, ఆగస్టు 20, ( పీపుల్స్ డైరీ) :** హుస్నాబాద్ పట్టణం లో అభివృద్ధి లో భాగంగా మల్లె చెట్టు చౌరస్తా నుశీడి ఎల్లమ్మ చెరువు వరకు రోడ్ వెడల్పు కార్యక్రమం చేయాలని మున్సిపల్ పాలక వర్గం నిర్ణయం తీసు కున్నారు అక్కడి కాలని వాసులు 70 ఫిట్ల రోడ్ వద్దు 60 ఫిట్ల వేడల్పు తీసోకోండి సరిపోతుంది ఎల్లమ్మ రోడ్ లో బాగా వాహనాల రద్దీ ఉండదు పట్టణం లో ప్రజల రద్దీ ఉండే దగ్గర రోడ్ వెడల్పు చేయరు ఇక్కడ కేవలం ఎల్లమ్మ చెరువు గ్లాస్ బిడ్జ్ కోసమే రోడ్ వెడల్పు చేస్తున్నారు అని ప్రజలు ఆరోపించారు కాలనీ వాసులు మంత్రి దృష్టికీ తీసుక వెళ్లిన ఫలితం లేకుండా పోయిశీది చివరికీ మున్సిపల్ అధికారులు చెప్పినట్టు 70 ఫిట్ల వరకు మార్కింగ్ పెట్టిన వరకు ఇంటి గోడ నిర్మాణలను రోడ్ వేడల్పు బాధితులు స్వచ్ఛందంగా తొలగిశీచుకుట్టున్నారు కానీ మున్సిపల్ అధికారులు ఇంటి యజమానులకు కనీసం సమాచారం ఇవ్వకుండా ఇష్టం వచ్చినట్లుగా గోడలను కూల్చేస్తున్నారు అలాంటి కూల్చే వేతల వలన ఇంటి యజమానులు ఆర్థికంగా నష్టపోతున్నారు ఎంత కష్టపడితే ఇంటి నిర్మాణం జరుగుతాది అని ప్రశ్నిని స్తున్నాం మున్సిపల్ కమిషనర్ మంత్రి వర్యులు పొన్నం ప్రభాకర్ బలం ఉంది అని ఆలోచనతో ప్రజలకు ఇబ్బం దులు కలిగే నిర్ణయాలు తీసుకుశీట్టున్నారు ఒక వైపు మున్సిపల్ ఆదాయానికి నష్టం జరిగే విధంగా వ్యవరిస్తున్నారు ప్రభుత్వం చేసే అభివృద్ధి పనులకు ఎవరు వ్యతిరేకం కాదు కానీ పూర్తి గా ప్రజలకు నష్టం వచ్చే నిర్ణయాలు తీసుంటే తప్ప కుండా ప్రజల పక్షాన నిలబడి బి ఆర్ యస్ పార్టీ పోరాటం చేస్తుంది అని తెలుపుత న్నాం. ఈ కార్యక్రమం లో బి ఆర్ యస్ పార్టీ నాయకులు అయిలేని మల్లికార్జున రెడ్డి,రాజేందర్ రెడ్డి, మాటూరి రాజశేఖర్ గౌడ్, బత్తుల కొమురయ్య, ఇంటి యజమానులు బొడ ఎల్లా రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# హసన్‌పర్తిలో ఎక్స్‌ప్రెస్ బస్సులు ఆపాలి

**హసన్‌పర్తి, ఆగస్ట్ 20 (పీపుల్స్ డైరీ) :** హసన్‌పర్తిలో గత కొన్ని నెలలుగా ఎక్స్‌ప్రెస్ బస్సులు నిలపకపోవడంతో చుట్టుపక్కల సుమారు 20 గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని రాష్ట్ర నాయకులు, తాజా మాజీ 66వ డివిజన్ కార్పొరేటర్ గురుమూర్తి శివకుమార్ తెలిపారు. హసన్‌పర్తి మీదుగా నర్సంపేట, వరంగల్-1, నిజామాబాద్, తొర్రూరు, హనుమకొండ, ఆర్మూర్ తదితర డిపోలకు చెందిన ఎక్స్‌ప్రెస్ బస్సులు రాకపోకలు సాగిస్తున్నప్పటికీ, హసన్‌పర్తిలో మాత్రం బస్సులు నిలపడం లేదన్నారు. ఈ సమస్యపై పలుమార్లు సంబంధిత కేఎం, డీఎంలకు వినతిపత్రాలు అందజేసినా పరిష్కారం కాలేదని పేర్కొన్నారు. చుట్టుపక్కల గ్రామాల ప్రజలు హసన్‌పర్తికి వచ్చి బస్సులు ఎక్కాల్సి రావడంతో విద్యార్థులు, ఉద్యోగులు, మహిళలు, వృద్ధులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఈ నేపథ్యంలో బీజేపీ నాయకులతో కలిసి రాష్ట్ర నాయకులు గురుమూర్తి శివకుమార్ తెలంగాణ రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ప్రజల సౌకర్యార్థం హసన్‌పర్తిలో ఎక్స్‌ప్రెస్ బస్సులు తప్పనిసరిగా నిలిచేలా సంబంధిత అధికారులను ఆదేశించి సమస్యను వెంటనే పరిష్కరించాలని మంత్రిని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు చకిలం రాజేశ్వరరావు,



దాసరి రాజు, తాళ్ల శ్యామ్, మండల అధ్యక్షుడు మారం తిరుపతి, జిల్లా ఎస్సీ మోర్చా ఉపాధ్యక్షుడు ఇమ్మడి కరుణాకర్, కుంభకర్ సాయి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రాజీవ్ గాంధీ జయంతి



**ఆళ్ళపల్లి ఆగస్టు 20(పీపుల్స్ డైరీ) :** భారత మాజీ ప్రధానమంత్రి, భారతరత్న స్వర్గీయ రాజీవ్ గాంధీ జయంతి వేడుకలను గురువారం నాడు మర్కోడు గ్రామపంచాయతీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మర్కోడు గ్రామపంచాయతీ సర్పంచ్ సుతారి రమాదేవి పాల్గొని రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా సర్పంచ్ రమాదేవి మాట్లాడుతూ.. దేశ అభివృద్ధి, ఆధునిక భారత నిర్మాణం కోసం రాజీవ్ గాంధీ చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. యువతకు రాజకీయాల్లో ప్రాధాన్యత కల్పించడంతో పాటు సాంకేతిక రంగంలో భారతదేశాన్ని ముందుకు తీసుకెళ్లేందుకు ఆయన చేసిన కృషి దేశ చరిత్రలో ప్రత్యేక స్థానం సంపాదించుకుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు పడిగ సమ్మయ్య తాళ్ళపల్లీ కృష్ణ హరి ,ఉపసర్పంచ్ సతీష్ ,సుతారి కృష్ణ , కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ,బుర్ర రవి , ముప్పారపు రాము,విరభద్ర చారి, జనగాం సాయి, శ్రీకాంత్ ఇందు కుమార్, మహిళ నాయకురాలు కెకర్ల సునీత, పర్వీన్,దొడి సాయి, అశోక్, బాబు, ప్రవీణ్ ,విజయ్ తదితరులు పాల్గొన్నారు,

# రూపిరెడ్డి పల్లి మున్నూరు కాపు అధ్యక్షులుగా మేడిపల్లి వెంకటేష్, ఉపధ్యక్షులుగా జనార్దన్



**రేగొండ ఆగస్టు 20 పీపుల్స్ డైరీ..** భూపాలపల్లి జిల్లా రేగొండ మండలం రూపిరెడ్డి పల్లి,గ్రామ మున్నూరు కాపు సంఘం నూతన కమిటీ ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా మేడిపల్లి వెంకటేష్,ఉపాధ్యక్షుగా బండారి జనార్దన్,కోశాధికారిగా మంచిపెల్లి వెంకటేష్, ఉప కోశాధికారి పగడాల సదానందం,ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా వెంకటేష్ మాట్లాడుతూ.. మున్నూరు కాపు సంఘం అధ్యక్షులుగా ఎన్నుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. మున్నూరు కాపు సంఘం నాయకులు అధ్యక్షులుగా నాపై నమ్మకం ఉంచి ఎన్నుకున్నందుకు మున్నూరు కాపులకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని తెలిపారు. కార్యక్రమంలో పంచగిరి బాబు రావు, అగయ్య, సుధాకర్, ప్రకాశ్,తోట శ్రీనివాస్, సర్వ రవి, సర్వ కుమార స్వామి, రాజు, తోట రామ్ కిషన్, మేడిపల్లి అశోక్,రావుల సారయ్య,నర్సయ్య, సమ్మయ్య, గోపి,తదితరులు పాల్గొన్నారు..

# సైదాబాద్ లో కృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో ప్రకృతి వ్యవసాయం



**జమ్మికుంట అగస్ట్ 20పీపుల్స్ డైరీ.** పకృతి వ్యవసాయం ప్రాజెక్టు లో భాగంగా ఈరోజు సైదాబాద్ గ్రామంలో జి ఎన్ ఎన్ ఎస్ కృషి విజ్ఞాన కేంద్రం జమ్మికుంట ఆధ్వర్యంలో ప్రకృతి వ్యవసాయ ప్రాజెక్టు కోఆర్డినేటర్ కుమార్ ఆధ్వర్యంలో రైతులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ శిక్షణ కార్యక్రమంలో భాగంగా నవధాన్యాలు భూమిలో చల్లుకోవడం వల్ల కర్బన శాతం ఏ విధంగా పెరుగుతుంది అనేది తెలియజేయడం జరిగింది మరియు బీజమృతంతో విత్తన శుద్ధి చేయడం వలన విత్తనానికి ఆశించే తెగులను ఏ విధంగా నివారించుకోవచ్చును వివరించడం జరిగింది 200 లీటర్ల జీవమృతం ఒక ఎకరానికి పారించడం వల్ల కలిగే ప్రయోజనం తెలియజేయడం జరిగింది. కాలి బాటలు మరియు నారు కొనలను చుంచటం వలన మోగి పురుగు సమస్య గురించి వివరించారు మరియు , ఏ డబ్ల్యూ డి పైప్స్ యొక్క ప్రత్యేకతను రైతులకు వివరించడం జరిగినది కషాయాలను ఉపయోగించి పురుగు సమస్య ఏ విధంగా నివారించుకోవచ్చును తెలియజేయడం జరిగింది. గ్రోత్ ప్రమోటరుగా పంచగవ్య,ఫిష్ అమినోయాసిడ్ ఏ విధంగా ఉపయోగపడుతుంది తెలియజేయడం జరిగింది మరియు బయో ఫెర్టిలైజర్ గురించి వివరించడం జరిగింది మరియు రైతుల సమక్షంలో 20 లీటర్ల అగ్నిస్రం తయారు చేయడం జరిగినది ఈ కార్యక్రమంలో 70 మంది రైతులు ఫీల్డ్ స్టాఫ్ దాట్ల రమాదేవి, అకేంద్ర, రాము తదితరులు పాల్గొన్నారు.

# జమ్మికుంటలో ఇండియన్ బ్యాంక్ అవగాహన కార్యక్రమం



**జమ్మికుంట , ఆగస్ట్ 20(పీపుల్స్ డైరీ :** ఇండియన్ బ్యాంక్ జమ్మికుంట శాఖ ఆధ్వర్యంలో కస్టమర్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. బ్రాంచ్ మేనేజర్ హరినాథ్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో సైబర్ నేరాల నివారణ, ఖాతాల భద్రత, ఏటీఎం కార్డు వినియోగం, వివిధ రుణాలు, గోల్డ్ లోన్లపై ఖాతాదారులకు అవగాహన కల్పించారు. ఓటీపీ, ఏటీఎం పిన్, పాస్‌వర్డ్, సీవీవీ వంటి రహస్య వివరాలను ఎవరికీ చెప్పకూడదని, అనుమానాస్పద లింకులపై క్లిక్ చేయవద్దని సూచించారు. ఏటీఎం వినియోగంలో జాగ్రత్తలు పాటించాలని, రుణాలు తీసుకునే ముందు వడ్డీ, కాలపరిమితి, ఇతర ఛార్జీలను తెలుసుకోవాలని తెలిపారు. 2018లో ప్రారంభమైన జమ్మికుంట ఇండియన్ బ్యాంక్ శాఖ ప్రస్తుతం రూ. 200 కోట్లకు పైగా లావాదేవీలు నిర్వహిస్తూ ఖాతాదారులకు సేవలు అందిస్తోందని తెలిపారు. కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ ప్రశాంత్, గణేష్, శ్రీకాంత్, హర్షతో పాటు బ్యాంకు సిబ్బంది, ఖాతాదారులు పాల్గొన్నారు.

# పల్లెల్లో మెరుగైన వైద్యం కోసమే పల్లె దవాఖాన

**ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ**

**శంకరపట్నం అగస్టు : 20 పీపుల్స్ డైరీ:** మండలం లోని పల్లెల్లో మెరుగైన వైద్య సేవలు అందించేందుకు పల్లె దవాఖానలను ఏర్పాటు చేస్తున్నామని మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. శంకరపట్నం మండలం కన్నాపూర్, కేశవపట్నం గ్రామాలలో నూతనంగా నిర్మించిన ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ పల్లె దవాఖానాలను గురువారం రోజున ఎమ్మెల్యే ప్రారంభించారు. శంకరపట్నం మండలం లోని తాడికల్, మొలంగూర్, కొత్తగట్టు, కేశవపట్నం గ్రామాలలో వి. ఏ. గ్రామ సమైక్య మహిళా సంఘాల భవన నిర్మాణ పనులకు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం విద్య, వైద్యానికి ప్రాధాన్యత ఇస్తుందన్నారు. మహిళా సంఘాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. అనంతరం ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాలు ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డి ఎం హెచ్ ఓ డాక్టర్ రాజగోపాల్, తహసిల్దార్ సురేఖ, ఎంపీడీవో అనిత, మండల వైద్యాధికారి డాక్టర్ శ్రావణ్ కుమార్, సర్పంచులు సుజాత, నూనె రమ, చింతి రెడ్డి పద్మ, రాజేంద్రప్రసాద్, రాజు, మాజీ జెడ్పిటిసి బత్తిని శ్రీనివాస్ గౌడ్, సొసైటీ చైర్మన్ గోపగోని బసవయ్యగౌడ్, తాడికల్ సొసైటీ చైర్మన్ కీసర సంపత్, మహేష్, ఏఎంసి వైస్ చైర్మన్ నాంపల్లి తిరుపతి, సొసైటీ డైరెక్టర్ కృష్ణారెడ్డి, ఉప సర్పంచ్ అశోక్, మండల పార్టీ అధ్యక్షుడు బండారి తిరుపతి, గట్టు తిరుపతి గౌడ్, ఊకంటి మధుకర్, తాటికొండ సదానంద చారి, కవ్వ పద్మ, ఉప్పుగళ్ల మల్లారెడ్డి, రెడ్డి పవన్ కుమార్, అడితం కుమార్, ఐలయ్య, వెంకటేష్, శ్రీకాంత్, రవి, శ్రీనివాసరెడ్డి, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# ఎల్-నినో ప్రభావంతో ప్రత్యామ్నాయ పంటలపై రైతులకు అవగాహన



**హుస్నాబాద్ టౌన్: (పీపుల్స్ డైరీ) ఆగస్టు 20 :** వాతావరణ మార్పులు, ఎల్-నినో ప్రభావం నేపథ్యంలో భవిష్యత్‌లో నీటి కొరతను ఎదుర్కొనేందుకు ప్రత్యామ్నాయ పంటల సాగు, నీటి సంరక్షణపై హుస్నాబాద్ మండల రైతులకు అవగాహన కల్పించారు. గురువారం హుస్నాబాద్ రైతు వేదికలో నిర్వహించిన అవగాహన సదస్సుకు మండల ప్రత్యేక అధికారి కొండల్ రెడ్డి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా కొండల్ రెడ్డి మాట్లాడుతూ నీటి లభ్యతను బట్టి రైతులు పంటల ప్రణాళిక రూపొందించుకోవాలని సూచించారు. సెప్టెంబర్, అక్టోబర్ నెలలతో పాటు వేసవిలో నీటి ఎద్దడి ఏర్పడే అవకాశం ఉన్నందున అధిక నీటి అవసరమున్న వరి సాగును తగ్గించి, తక్కువ నీటితో సాగయ్యే ఆరుతడి పంటలను ప్రోత్సహించాలన్నారు. నేల స్వభావం, నీటి లభ్యత, మార్కెట్ అవకాశాలను పరిగణనలోకి తీసుకుని కందులు, మినుములు, సజ్జ, రాగి, ఆముదం, పొద్దుతిరుగుడు, వేరుశనగ, కూరగాయలు, ఆయిల్‌పామ్ వంటి ప్రత్యామ్నాయ పంటలను సాగు చేయాలని సూచించారు. వర్షపు నీటిని పొలాల్లోనే నిల్వ చేసుకునేందుకు ఫామ్ పాండ్ల నిర్మాణాన్ని ప్రోత్సహించాలని, ప్రతి నీటి చుక్కను పొదుపుగా వినియోగించుకోవాలని తెలిపారు. మండల వ్యవసాయ అధికారి వేల్పుల పూజ మాట్లాడుతూ పంటల వైవిధ్యీకరణలో భాగంగా వరి సాగును తగ్గించి ఆరుతడి పంటల విస్తీర్ణాన్ని పెంచాలని సూచించారు. ప్రభుత్వం ఆయిల్‌పామ్ సాగుకు వివిధ ప్రోత్సాహకాలు అందిస్తున్నందున, ప్రస్తుత నీటి పరిస్థితుల్లో అది రైతులకు దీర్ఘకాలికంగా లాభదాయకంగా ఉండే అవకాశం ఉందన్నారు. సింగిల్ విండో , మార్కెట్ కమిటీ, మున్సిపల్ చైర్మన్లు మాట్లాడుతూ నీటి వనరులను సంరక్షించుకుంటూ స్థానిక పరిస్థితులకు అనుగుణంగా ప్రత్యామ్నాయ పంటలు సాగు చేసి స్థిరమైన వ్యవసాయం వైపు అడుగులు వేయాలని అధికారుల సూచనలు పాటించాలని రైతులకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎంపీడీవో వి.సురేష్, మున్సిపల్ చైర్‌పర్సన్ దండి లక్ష్మి, వైస్ చైర్మన్ చిత్తారి పద్మ, మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి, వైస్ చైర్మన్ బంక చందు, సింగిల్ విండో చైర్మన్ బొలిశెట్టి శివయ్య, ఆత్మ కమిటీ చైర్మన్ జంగపల్లి ఐలయ్య, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ కేడం లింగమూర్తి, మండల, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు వెన్న రాజు, వి.వెంకటరమణ, కౌన్సిలర్లు, సింగిల్ విండో, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, సర్పంచులు, రైతులు పాల్గొన్నారు.

# రాజీవ్ గాంధీ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని దేశ అభివృద్ధికి యువత తోడ్పడాలి

- భూపాలపల్లి రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు
- జయంతి వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు..


**భూపాలపల్లి, ఆగస్టు 20 పీపుల్స్ డైరీ..** దేశాన్ని ఆధునికత వైపు నడిపిన దూరదృష్టి కలిగిన నాయకుడు దివంగత మాజీ ప్రధానమంత్రి, భారతరత్న రాజీవ్ గాంధీ అని జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బట్టు కర్ణాకర్ అన్నారు. కర్ణాకర్ ఆధ్వర్యంలో రాజీవ్ గాంధీ 82వ జయంతి వేడుకలు గురువారం జిల్లా కేంద్రంలో ఘనంగా నిర్వహించగా స్థానిక ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించి కేకు కట్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కంప్యూటర్, టెలి కమ్యూనికేషన్, సాంకేతిక రంగాల అభివృద్ధికి రాజీవ్ గాంధీ చేసిన కృషి భారతదేశ ప్రగతికి బలమైన పునాదులు వేసిందని పేర్కొన్నారు. ముఖ్యంగా యువతకు 18 సంవత్సరాలకే ఓటు హక్కు కల్పించడం ద్వారా దేశ ప్రజాస్వామ్యంలో యువత భాగస్వామ్యాన్ని పెంచిన ఘనత రాజీవ్ గాంధీకి దక్కుతుందని తెలిపారు. రాజీవ్ గాంధీ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని దేశ అభివృద్ధి, యువత సంక్షేమం, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం కాంగ్రెస్ పార్టీ నిరంతరం కృషి చేస్తుందని నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి మున్సిపల్ చైర్మన్ బుర్ర కొమురయ్య, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు దాట్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు



# నిరుద్యోగ యువతీ యువకులకు టీఆర్పీ వరం

**రాష్ట్ర కార్యదర్శి అఖిల్ పాషా ఆధ్వర్యంలో 100 రోజుల ఉచిత**

- రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న విద్యార్థులకు కరీంనగర్ కేంద్రంగా శిక్షణ తరగతులు...
- ఎస్ఐ, కానిస్టేబుల్, ఫారెస్ట్ బీట్ ఆఫీసర్, జిపివో ఉద్యోగాలకు ప్రత్యేక శిక్షణ...
- పార్టీ కేంద్ర కార్యాలయంలో అప్లికేషన్ ఫారమ్‌లను విడుదల చేసిన పార్టీ అధినేత ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న...
- ఆసక్తిగల అభ్యర్థులు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చిన అఖిల్ పాషా...




**కరీంనగర్ అగస్ట్ 20 పీపుల్స్ డైరీ :** నిరుద్యోగ యువత భవిష్యత్తుకు బంగారు బాట వేయాలనే లక్ష్యంతో తెలంగాణ రాజ్యాధికార పార్టీ రాష్ట్ర కార్యదర్శి అఖిల్ పాషా ఆధ్వర్యంలో కరీంనగర్ జిల్లా వేదికగా 100 రోజుల ఉచిత కోచింగ్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న ప్రకటించారు. ఎస్ఐ, కానిస్టేబుల్, ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ తదితర ప్రభుత్వ ఉద్యోగాలకు సిద్ధమవుతున్న అభ్యర్థులకు అనుభవజ్ఞులైన ఫ్యాకల్టీ ద్వారా నాణ్యమైన శిక్షణ అందించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి సంబంధించిన దరఖాస్తు ఫారమ్‌లను గురువారం పార్టీ కేంద్ర కార్యాలయంలో తీన్మార్ మల్లన్న చేతుల మీదుగా విడుదల చేశారు. అనంతరం కరీంనగర్ జిల్లా మనకొండూర్ మండలం కొండపల్కల గ్రామ ఉపసర్పంచ్ వాసాల బాను చెందర్ టీఆర్పీ పార్టీ విధానాలకు ఆకర్షణీయమై టిఆర్పీ పార్టీలో చేరుతానని రాగా వారికి కండువా కప్పి పార్టీలోకి తీన్మార్ మల్లన్న గారు ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న మాట్లాడుతూ నిరుద్యోగులపై ఆర్థిక భారం తగ్గించడమే లక్ష్యం అని, పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న యువత ప్రైవేట్ కోచింగ్ సెంటర్లలో భారీ ఫీజులు చెల్లించి ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో వారికి ఉచితంగా శిక్షణ అందించి ఉద్యోగ సాధనలో తోడ్పడటమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యమని మల్లన్న గారు పేర్కొన్నారు. ఆర్థిక పరిస్థితుల కారణంగా ప్రతిభ ఉన్న యువత వెనుకబడకూడదనే సంకల్పంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు ఆయన తెలిపారు.

**ఇప్పటికే వేల మందికి అండగా పార్టీ ఎడ్యుకేషన్ యాప్**

తెలంగాణ రాజ్యాధికార పార్టీ ఇప్పటికే తమ ఎడ్యుకేషన్ యాప్ ద్వారా వేలాది మంది విద్యార్థులు, నిరుద్యోగులకు ఉపయోగపడే విధంగా విద్యా సేవలు అందిస్తోందని తెలిపారు. ఇప్పుడు ప్రత్యక్ష శిక్షణ ద్వారా మరింత మంది యువత ఉద్యోగాలు సాధించేలా చేయడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని చెప్పారు. తదనంతరం రాష్ట్ర కార్యదర్శి అఖిల్ పాషా మాట్లాడుతూ ఈ గొప్ప అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, ఆసక్తి గల అభ్యర్థులు నిర్ణీత దరఖాస్తు ఫారమ్‌ను నింపి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ ఉచిత కోచింగ్ కార్యక్రమం నిరుద్యోగ యువతకు గొప్ప అవకాశంగా నిలిచి వారి జీవితాల్లో కొత్త వెలుగులు నింపుతుందని ఆశాభావం వ్యక్తం చేస్తున్నానని అఖిల్ పాషా అన్నారు. ఎంతో మంది పేద మధ్యతరగతి కుటుంబాలకు చెందిన ఉద్యోగ ఆశావహులైనటువంటి విద్యార్థులు ఆర్థిక స్థోమత సరిగ్గా లేక కోచింగ్ సెంటర్లలో జాయిన్ కాలేక ఇంటి వద్ద ఉండి చదువుకొని ఉద్యోగాలకు కొంత మేర మార్కుల తేడాతో ఉద్యోగాలకు దూరమైతున్నారనే ఆలోచనతో వారు ఉచిత కోచింగ్ ఇవ్వాలని నిరయించుకున్నారని అఖిల్ పాషా తెలిపారు. ఈ కార్యక్రమంలో సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు దండు వినోద్, కరీంనగర్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్ చాంద్ పాషా, జిల్లా ప్రధాన కార్యదర్శి చిగుర్ల మోహన్, సోషల్ మీడియా స్టేట్ కన్వీనర్ మనోజ్ ఆకుల, రాష్ట్ర యువజన విభాగ సహాయక కార్యదర్శి మహబూబ్ అలీ, రాష్ట్ర మహిళ ఉపాధ్యక్షురాలు జింక లావణ్య, జిల్లా మైనారిటీ వైస్ ప్రెసిడెంట్ అంకుష్ శావాలి, జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి మంతెన శ్రీకాంత్, కొత్తపెల్లి మండల అధ్యక్షులు ఓర్సు రాజు, నాయకులు సుతారి సధానందం, చందు, ధర్మారాపు అనిల్, కోరేపు గంగ, గుండోజు సధానందం, గుండోజు పద్మ, వాసాల భాను చెందర్, లక్ష్మీ, కార్తీక్, మోహన్, మారుతి తదితరులు పాల్గొన్నారు.

## రేగొండ లో ఘనంగా రాజీవ్ గాంధీ జయంతి



**రేగొండ ఆగస్టు 20 పీపుల్స్ డైరీ..** మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ 80వ జయంతిని మండల అధ్యక్షులు పున్నం రవి ఆధ్వర్యంలో గురువారం రేగొండ కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రేగొండ రాజీవ్ గాంధీ చిత్రపటాన్ని ఆవిష్కరించి పూలమాలలు వేసి ఘనంగా నివాళుల ర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం దేశ ప్రజలు అనుభవిస్తున్న సాంకేతికకు రాజీవ్ గాంధీ ఆద్యుడని తెలిపారు. దేశానికి కాంగ్రెస్ పార్టీతోనే స్వేచ్ఛ, సుభిక్ష పరిపాలన వస్తోందని పేర్కొన్నారు.రాజీవ్ గాంధీ దేశంనికి అందించిన సేవలను ఐటి సాంకేతిక రంగాల్లో తెచ్చిన విప్లవాత్మక మార్పులను గుర్తు చేశారు.నేటి యువత రాజీవ్ గాంధీనీ ఆదర్శంగా తీసుకొని ఉన్నత స్థాయిలో ఎదగాలని కోరారు..ఈ కార్యక్రమంలో డి సి బి జిల్లా డైరెక్టర్ చెల్పూర్ సింగిల్ విండో చైర్మెన్ గండ్ర సత్యనారాణ రెడ్డి,జిల్లా మార్కెట్ కమిటీ చైర్మెన్ గుటోజు కిష్టయ్య,రేగొండ పి ఏ సీ ఎస్ చైర్మెన్ నడిపెల్లి విజన్ రావు,కోటంచ ఆలయ చైర్మెన్ నాయినేని సంపత్ రావు,నాయకులు మోడెమ్ ఉమేష్ గౌడ్, మైసా బిక్షపతి, ప్రతాప్ రెడ్డి,బానోతు రవీందర్,దాసరి నారాయణ రెడ్డి, పెట్టేం శంకర్,మండల నాయకులు పాల్గొన్నారు..

## మాజీ ప్రధాని దివంగత రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు




**హుస్నాబాద్ టౌన్: (పీపుల్స్ డైరీ) ఆగస్టు 20 :** రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి పుష్పాంజలి ఘటించారు. ఈ రోజు మనం ఉపయోగిస్తున్న సాంకేతిక విప్లవానికి కారకుడైన రాజీవ్ గాంధీని మనందరం ఆదర్శంగా తీసుకోవాలని కాంగ్రెస్ నాయకులు అన్నారు. భారతరత్న, మాజీ ప్రధాని, దివంగత రాజీవ్ గాంధీ స్ఫూర్తి, యువతకు ఇచ్చిన మార్గదర్శనాన్ని ఈ రోజు మనందరం జ్ఞాపకం చేసుకోవాలని తెలిపారు. 18 సంవత్సరాలకే ప్రజాస్వామ్య నిర్మాణానికి ఆయుధమైన ఓటు హక్కును కల్పించి, దేశాన్ని 21వ శతాబ్దంలోకి తీసుకెళ్లడానికి సాంకేతిక విప్లవాన్ని తీసుకొచ్చారన్నారు. 73, 74 వ రాజ్యాంగ సవరణలు తీసుకువచ్చి పంచాయతీ రాజ్ వ్యవస్థను బలోపేతం చేశారని గుర్తు చేశారు. రాజీవ్ గాంధీ ఆత్మకు శాంతి చేకూరాలని, వారి ఆశయాలకు, ఆలోచనలకు అనుగుణంగా కాంగ్రెస్ పార్టీ ఇంకా ప్రజాహిత కార్యక్రమాలు చేస్తుందన్నారు.

## మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ ఆశయ సాధనకు కృషి చేయాలి



**సైదాపూర్ ఆగస్టు 20 ( పీపుల్స్ డైరీ) :** సైదాపూర్ పాత బస్టాండ్ లో సైదాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చాడ కొండాల్ రెడ్డి ఆధ్వర్యంలో భారత మాజీ ప్రధాని భారతరత్న స్వర్గీయ రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా వారి చిత్ర పటానికి పూలు వేసి కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ అధ్యక్షులు చాడ కొండాల్ రెడ్డి మాట్లాడుతూ రాజీవ్ గాంధీ ప్రధాని గా ఎన్నో సంస్కరణలు చేపట్టారని, ఐటీ రంగానికి దేశంలో పునాది వేసిన గొప్ప నాయకుడని, దేశ భవిష్యత్తు యువత చేతుల్లోనే ఉందని కేవలం 18 సంవత్సరాలకే ఓటు హక్కు కల్పించి, దేశ ప్రజాస్వామ్య నిర్మాణంలో యువతకు కీలకమైన పాత్ర కల్పించిన గొప్ప నాయకుడు రాజీవ్ గాంధీ గారని, వారి ఆశయాలను ముందుకు తీసుకెళ్లడమే వారికి మనం అందించే నిజమైన నివాళని చెప్పారూ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ దొంత సుధాకర్ , జిల్లా సీనియర్ నాయకులు గుండారపు శ్రీనివాస్, మిట్టపల్లి కిష్టయ్య, మండలంలోని కాంగ్రెస్ గ్రామాశాఖ అధ్యక్షులు, సర్పంచులు, మార్కెట్ కమిటీ మరియు సొసైటీ డైరెక్టర్లు,యువజన కాంగ్రెస్ అధ్యక్షులు, యూత్ నాయకులు ఎన్ ఎస్ యు ఐ ఎస్సీ సెల్, ఎస్టీసెల్, బీసీసెల్, మైనారిటీ సెల్, కిసాన్ సెల్ అధ్యక్షులు, సోషల్ మీడియా విభాగాల నాయకులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారానికి 'డయల్ యువర్ డిపో మేనేజర్'



**మేడ్చల్ ఆగస్టు 20( పీపుల్స్ డైరీ):-** ఆర్టీసీ ప్రయాణికుల సమస్యలను నేరుగా తెలుసుకుని సత్వరమే పరిష్కరించేందుకు మేడ్చల్ ఆర్టీసీ డిపోలో 'డయల్ యువర్ డిపో మేనేజర్' కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. ప్రయాణికులకు మెరుగైన సేవలు అందించడంతో పాటు బస్సుల నిర్వహణ, సర్వీసులు, ప్రయాణంలో ఎదురయ్యే ఇబ్బందులపై వారి నుంచి నేరుగా సూచనలు, సలహాలు స్వీకరించేందుకు ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు డిపో మేనేజర్ శ్రీమతి పరిమళ తెలిపారు. ఈ కార్యక్రమం ఆగస్టు 21, శుక్రవారం మధ్యాహ్నం 12 గంటల నుంచి 1 గంట వరకు కొనసాగనుంది. మేడ్చల్ డిపో పరిధిలోని ప్రయాణికులు తమ సమస్యలు, సూచనలు, సలహాలను 9959226152 నంబర్‌కు ఫోన్ చేసి డిపో మేనేజర్‌కు తెలియజేయవచ్చు. ప్రయాణికుల నుంచి వచ్చే సూచనలను పరిగణనలోకి తీసుకుని ఆర్టీసీ సేవలను మరింత మెరుగుపరిచేందుకు చర్యలు తీసుకుంటామని అధికారులు తెలిపారు. ప్రయాణికులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ సమస్యలను నేరుగా అధికారుల దృష్టికి తీసుకురావాలని కోరారు.

# అక్రమ లేఅవుట్లపై చర్యలేవి..? రోడ్డు విస్తరణపై బీఆర్ఎస్ ఆగ్రహం

- సమాచారం ఇవ్వకుండా గోడ కూల్చివేత...
- కమిషనర్‌ను బదిలీ చేయాలి..
- అయిలేని మల్లికార్జునరెడ్డి-నియోజకవర్గ బిఆర్ఎస్ నాయకుడు



**హుస్నాబాద్, టౌన్: (పీపుల్స్ డైరీ) ఆగస్టు 20:** రోడ్డు విస్తరణ పేరుతో ప్రజలకు సమాచారం ఇవ్వకుండా ఇళ్ల ప్రహరీ గోడలను కూల్చివేయడం సరికాదని బీఆర్ఎస్ నియోజకవర్గ నాయకుడు అయిలేని మల్లికార్జునరెడ్డి అన్నారు. ఎల్లమ్మబజార్ రోడ్డులో బోడ ఎల్లారెడ్డి ఇంటి ప్రహరీ గోడను మున్సిపల్ అధికారులు బుధవారం సాయంత్రం కూల్చివేశారని ఆరోపించారు. గురువారం బీఆర్ఎస్ నాయకులతో కలిసి సంఘటనా స్థలాన్ని పరిశీలించిన అనంతరం మాట్లాడారు. మల్లెచెట్టు చౌరస్తా నుంచి ఎల్లమ్మ చెరువు వరకు 70 అడుగుల మేర రోడ్డు విస్తరణకు మున్సిపల్ పాలకవర్గం నిర్ణయించిందన్నారు. అయితే 60 అడుగులకే పరిమితం చేయాలని స్థానికులు కోరుతున్నారని తెలిపారు. రోడ్డు విస్తరణకు సంబంధించి అధికారులు మార్కింగ్ చేసిన మేరకు పలువురు బాధితులు స్వచ్ఛందంగా నిర్మాణాలను తొలగించుకుంటున్నారని చెప్పారు. అయినప్పటికీ ఇంటి యజమానులకు కనీస సమాచారం ఇవ్వకుండా గోడలను కూల్చివేయడం వల్ల వారు ఆర్థికంగా నష్టపోతున్నారని పేర్కొన్నారు. పట్టణం లోని అక్రమ లేఅవుట్లపై అధికారులు పట్టించుకోవడం లేదని ఆరోపించారు. ప్రజలకు ఇబ్బంది కలిగించే నిర్ణయాలు తీసుకుంటున్న మున్సిపల్ కమిషనర్‌ను బదిలీ చేయాలని డిమాండ్ చేశారు. మున్సిపల్ పాలకవర్గానికి అధికారం శాశ్వతం కాదని గుర్తుంచుకోవాలని సూచించారు. అభివృద్ధి పనులకు బీఆర్ఎస్ వ్యతిరేకం కాదని, ప్రజలకు నష్టం కలిగించే చర్యలను మాత్రం అడ్డుకుం టామని స్పష్టం చేశారు. బాధితుల పక్షాన నిలబడి పోరాటం చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు రాజేందర్‌రెడ్డి, మాటూరి రాజశేఖర్‌గౌడ్, బత్తుల కొమురయ్య, ఇంటి యజమాని బోడ ఎల్లారెడ్డితో పాటు కాలనీవాసులు తదితరులు న్నారు.

# మా రోడ్డుని కాపాడండి..అన్నదాతల ఆవేదన

- చల్లూరు ( గొల్లపల్లి)లో ఇసుక ట్రాక్టర్ల రవాణా తో మట్టి రోడ్డు ధ్వంసం
- ఇసుక మాఫియా తో రక్షక భటులకి రక్షణ కరువు
- గతం లో ఇసుక ట్రాక్టర్ల వేటలో ఓ కానిస్టేబుల్ కు గాయం



**వీణవంక ఆగస్టు 21( పీపుల్స్ డైరీ) :** మండలంలోని చల్లూరు గ్రామ పరిధిలో గల గొల్లపల్లి వాసులు వ్యవసాయ పొలాలకు వెళ్లే , మట్టి రోడ్డు ఇసుక ట్రాక్టర్ల రాకపోకలతో ప్రమాదకరంగా మారిందన్నారు. గొల్లపల్లి వాసులు పంట పొలాలకు వెళ్లే రోడ్డు 8 ఫీట్లు ఉండగా, ఆ దారి చిన్నగా ఉండడంవల్ల ట్రాక్టర్లు, హార్వెస్టర్లు వెళ్లేందుకు వీలుగా, రైతులు సమిష్టిగా దారిని మరింత పెద్దదిగా చేసుకొని, మట్టి పోసుకుని మట్టి రోడ్డును వ్యవసాయ భూములకు వెళ్లేందుకు వీలుగా, మానేరు తీరం వరకు రెండు కిలోమీటర్ల దూరం 200 ఎకరాల పంట పొలాలకు మట్టి రోడ్డును సొంత ఖర్చులతో నిర్మించుకొని, రాకపోకలు కొనసాగిస్తున్నారు. కానీ, చల్లూరు గ్రామంలో ఇటీవల ప్రభుత్వ సాండ్ టాక్స్ చెక్ డ్యామ్ దగ్గర్లో ఏర్పాటు చేయగా, ఇటీవల కురిసిన కొద్దిపాటి వర్షాలకు చెక్ డ్యాం నిండగా, ఇసుక రవాణాదారులు అధిక తెలివి ప్రవర్తించి, గొల్లపల్లి మీదుగా సాండ్ టాక్స్ ఏర్పాటు చేయాలని అధికారులను కోరగా, సాండ్ టాక్స్ మార్చగా ఇసుక ట్రాక్టర్లు ఒకేసారి రాకపోకలు కొనసాగడంతో మట్టి రోడ్డు పాక్షికంగా దెబ్బతింది. ఇటీవల కురిసిన వర్షాలకు మట్టి రోడ్డు కిలోమీటర్ మేర పూర్తిగా గుంతల మయం కాగా, గుంతలలో వర్షపు నీరు నిలిచి, పంట పొలాలకు వెళ్లే వ్యవసాయదారులకు, కూలీలకు, గొర్ల కాపరులకు దారి ప్రమాదకరంగా మారింది. మట్టి రోడ్డు పరిస్థితిని గమనించిన గొల్లపల్లి వాసులు గురువారం పాత్రికేయుల సమావేశంలో మాట్లాడుతూ. మా గ్రామంలో ఇసుక ట్రాక్టర్ల వేటలో , పోలీసులు సైతం గాయపడ్డారని, గ్రామంలో ఇసుక ట్రాక్టర్ల వేగంతో ఓ గోడను ఢీకొట్టగా, పూర్తిగా గోడ కూలిపోయిందని, గొల్లపల్లి వాసులు పొలాలకు వెళ్లే దారి కొరకు, మా సొంత ఖర్చులతో మట్టితో, రోడ్డు మార్గాన్ని మరింత పెద్దదిగా చేసుకొని, రవాణా సాగిస్తున్న సందర్భంలో, సాండ్ టాక్స్ పేరుతో ఇసుక ట్రాక్టర్ యజమానులు, అధికారులు రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నారు. అంతేకాక ఇసుక ట్రాక్టర్ల రవాణా తో మట్టి రోడ్డు గుంతల మయమై వర్షం నీరు నిలిచి, టూవీలర్ పోరాని పరిస్థితులు దాపరించాయన్నారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు, మండల అధికారులు,మైనింగ్ అధికారులు, పోలీస్ అధికారులు జోక్యం చేసుకుని, ఇసుక ట్రాక్టర్లను పాత రూట్ లోనే నడిపేందుకు ఆదేశాలు జారీ చేయాలన్నారు. లేదంటే మట్టి రోడ్డు సంరక్షణకై, ఇసుక ట్రాక్టర్లు నిర్బంధం చేయడం జరుగుతుందని గొల్లపల్లి వాసులు హెచ్చరించారు. ఈ ప్రెస్ మీట్లో గొల్లపల్లి వాసులు ఎద్దు రాయమల్లు నేదురి రాజయ్య బండ రాజయ్య బండి ఓదెలు, ఎల్పుల సంతోష్ బండి శంకర్,ఎద్దు లక్ష్మయ్య, బండ రాజకొమురయ్య, బండి చిన్న రవి తదితరులు పాల్గొన్నారు.

# హలో కళాకారుడా..చలో సిద్దిపేట..జిల్లాస్థాయి కళాకారుల సమావేశం

- ప్రపంచ జానపద దినోత్సవం ఘనంగా నిర్వహిస్తున్నాం..
- సకల కళాకారులు విజయవంతం చేయండి..
- వలస సుభాష్ చంద్రబోస్ సకల కళల జేఏసీ రాష్ట్ర కన్వీనర్...



**హుస్నాబాద్, ఆగస్టు 20, ( పీపుల్స్ డైరీ):** హుస్నాబాద్ పట్టణంలో అంబేద్కర్ చౌరస్తాలో ఆగస్టు 22న ప్రపంచ జానపద దినోత్సవ సందర్భంగా పోస్టర్ ఆవిష్కరణ చేసిన రాష్ట్ర సకల కళల జేఏసీ రాష్ట్ర కన్వీనర్ వలస సుభాష్ చంద్రబోస్ చేతుల మీదుగా విడుదల చేయడం జరిగింది వారు మాట్లాడుతూ ఆగస్టు 22న సిద్దిపేట జిల్లా సకల కళల జేఏసీ కళాకారుల జిల్లా స్థాయి సదస్సు సిద్దిపేట లోని ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసినట్టు ఆయన తెలిపారు ఆ రోజే ప్రపంచ జానపద దినోత్సవ సందర్భంగా సీనియర్ కళాకారులకు సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు తెలంగాణ రాష్ట్ర గీతం రచించిన మహానుభావుడు సిద్దిపేట జిల్లా వాసి మహనీయుడైన క్రీస్తు శేషులు అందెశ్రీ గారికి ఆరోజు ఘనమైన నివాళులు సమావేశంలో అర్పిస్తున్నట్టు ఆయన తెలిపారు రాష్ట్ర ప్రభుత్వం ఈ మధ్యకాలంలో కళాకారులకు గుర్తింపు కార్డులు మంజూరు చేయడం శుభసూచకమని ఈ సమావేశం ద్వారా రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఏ రేవంత్ రెడ్డి గారికి రాష్ట్ర సాంస్కృతిక శాఖ మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావు గారికి స్థానిక శాసనసభ్యులు రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ అన్న గారికి సభ ద్వారా కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్టు ఆయన తెలిపారు సకల కళల కళాకారులు అధిక సంఖ్యలో వచ్చి సిద్దిపేట జిల్లా సకల కళల జేఏసీ నూతన కమిటీని ఎన్నుకోవాలని కళాకా రులకు పిలుపునిచ్చారు భారతదేశంలో అత్యధిక జానపద కళారూపాలు, జానపద కళాకారులు ఉన్న రాష్ట్రం తెలంగాణ రాష్ట్రం అని ఆయన పేర్కొన్నారు కానీరాష్ట్రం ఏర్పడి 13 సంవత్సరాలు గడిచినా తెలంగాణ జానపద కళల పరిరక్షణ, అభివృద్ధి లికళాకారుల సంక్షేమం కోసం ప్రత్యేక తెలంగాణ జానపద అకాడమీ గానీ, తెలంగాణ జానపద విశ్వవిద్యాలయం గానీ ఇప్పటికీ ఏర్పాటు కాలేదు. ఇది తెలంగాణ జానపద సంపద పట్ల జరుగుతున్న నిర్లక్ష్యానికి నిదర్శనం ఆయన అన్నారు. అంతరించిపోతున్న జానపద కళలను కాపా డటం, కళాకారుల జీవనోపాధికి భరోసా కల్పించడం భావితరా లకు తెలంగాణ సాంస్కృతిక వారసత్వాన్ని అందించడం కోసం తెలంగాణ జానపద అకాడమీ మరియు తెలంగాణ జానపద విశ్వవిద్యాలయం ఏర్పాటు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. సకల కళల జేఏసీ జిల్లా స్థాయి సదస్సు సిద్దిపేటలో ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు సిద్దిపేట జిల్లా కళాకారులు ఆ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు ఈ సీనియర్ కళాకారులు సకల కళల జేఏసీ జిల్లా ఇన్చార్జి వేముల వీరస్వామి సీనియర్ కళా కారులు వలోజు జగదీశ్వర్, ఎర్రం రాజు, దేవరాజు, బత్తుల చంద్రమౌళి, ముక్కెర సంపత్ తాడూరు సురేష్,కె లక్ష్మణ్, జి అర్చన గౌడ్, గర్రెపల్లి అనిల్, పొన్నాల వినోద్, పిడిశెట్టి రాజు సీనియర్ కళాకారులు తదితరులు పాల్గొన్నారు.

# రసాభాసగా ఇంద్రానగర్‌లో రోడ్డు వెడల్పు పనులు

- ఒకవైపే రోడ్డు తొలగిస్తున్నారంటూ కాలనీ వాసుల ఆగ్రహం

**మేడ్చల్ ఆగస్ట్ 20(పీపుల్స్ డైరీ):-** మేడ్చల్ పట్టణంలోని ఇంద్రానగర్ కాలనీలో గురువారం ఉదయం రోడ్డు వెడల్పు పనులు రసాభాసగా మారాయి. రోడ్డు విస్తరణలో అధికారులు, కాంట్రాక్టర్ ఒకవైపు మాత్రమే రోడ్డు తొలగిస్తున్నారని ఆరోపిస్తూ స్థానికులు అధికారులతో వాగ్వాదానికి దిగారు. రోడ్డు వెడల్పు చేయాలంటే



ఇరువైపులా సమానంగా స్థలం తీసుకోవాల్సి ఉండగా, కాంట్రాక్టర్ ఒకవైపునే పనులు చేపడుతున్నారని కాలనీవాసులు అభ్యంతరం వ్యక్తం చేశారు. మరోవైపు వారికి అధికారులు వత్తాసు పలుకుతున్నారని ఆరోపించారు. దీంతో అక్కడ ఉద్రిక్త వాతావరణం నెలకొంది. అదే సమయంలో అక్కడికి చేరుకున్న మేడ్చల్ డివిజన్ బీజేపీ అధ్యక్షురాలు జల్లి శైలజ హరినాథ్ పరిస్థితిని చక్కదిద్దేందుకు ప్రయత్ని ంచారు. అధికారులు, కాలనీవా సులతో మాట్లాడి సమస్యను సామరస్యంగా పరిష్కరించేందుకు కృషి చేశారు. అయితే అధికారుల నుంచి స్పందన లేకపోవడంతో స్థానికులకు, అధికారులకు మధ్య మరోసారి వాగ్వాదం చోటు చేసుకుంది. స్థానికుల అభ్యం తరాలను పట్టించుకోకుండానే అధికారులు రోడ్డు పనులను ప్రారం భించారు. ఈ సందర్భంగా కాలనీ వాసులు మాట్లాడుతూ రోడ్డు వెడల్పు విషయంలో అందరికీ



సమానంగా న్యాయం చేయాల్సిన అధికారులు ఒకవైపు వారికి మాత్రమే అనుకూ లంగా వ్యవహరించడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ఇరువైపులా సమానంగా రోడ్డు విస్తరణ చేపట్టాలని, లేదంటే రోడ్డు పనులు చేపట్టవద్దని కాలనీవాసులు డిమాండ్ చేశారు. అధికారులు నిష్పక్షపాతంగా వ్యవహరించి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని కోరారు.

# సఫాయి అప్నా భీమారీ భగావో...



హుస్నాబాద్ పట్టణంలో పురపాలక సంఘ చైర్ పర్సన్ శ్రీమతి దండి లక్ష్మి ఆధ్వర్యంలో 14 వ వార్డు లో సఫాయి అప్నా భీమారీ భగావో అనే కార్యక్రమము చేయడం జరిగింది. చైర్పర్సన్ కమిషనర్ వైస్ చైర్ పర్సన్ మరియు కౌన్సిలర్లు ఇంటింటికి తిరుగుతూ ప్రజలకు ౹ాూదీదీ కార్యక్రమం గురించి అవగాహన చేశారు. చైర్ పర్సన్ మాట్లాడుతూ పట్టణ ప్రజలందరూ వ్యక్తిగత శుభ్రతను పాటించాలని, ఇంటి చుట్టూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, నిల్వ ఉన్న నీటిని ఎప్పటికప్పుడు తొలగించుకోవాలని, పాత టైర్లలో, కుండ లలో రంజాన్లలో నీరు నిలవ లేకుండా చూసుకోవాలని, చేతులను పరిశుభ్రంగా కడుకోవాలని, డయేరియా,డెంగ్యూ మలేరియా, టైఫాయిడ్ రోగాలు రాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని, ఇంటి పరిసరాలలో రైన్ వాటర్ హార్వెస్టింగ్ సిస్టమ్స్ ను ఏర్పాటు చేసుకోవాలని, చెత్తను వేరు చేసి మున్సిపల్ వాహనానికి అందించాలని, ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండాలని, స్వచ్ఛతను పాటించాలని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కమిషనర్ మల్లికార్జున్ ,వైస్ చైర్పర్సన్ చిత్తారి పద్మ ,కౌన్సిలర్లు బురుగు లత , కొండ రజిత , తిరుపతి , బొలిశెట్టి రాజు , మంజుల ,పూదరి వరప్రసాద్ , కేశవేని రమేష్ ,బొల్లి శ్రీనివాస్ , వైద్యం కిరణ్ ప్రసాద్ ,గాదెపాక రవీందర్ , బత్తుల స్వరూప ,కో ఆప్షన్ సభ్యులు సరోజన , గ్లోరినా ,ప్రజా ప్రతినిధులు ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ రవి కుమార్, జవాన్ సారయ్య, ప్రభాకర్,శ్రీకాంత్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# జాతీయ రహదారిపై పొంగిపొర్లుతున్న డ్రైనేజీ



**మేడ్చల్ ఆగస్టు 20(పీపుల్స్ డైరీ):-** వాహనదారులు, పాదచారుల అవస్థలు.. పట్టించుకోని మున్సిపల్ అధికారులు జాతీయ రహదారిపై డ్రైనేజీ నీరు పొంగిపొర్లుతుండటంతో వాహనదారులు, పాదచారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మురుగునీరు రోడ్డుపైకి చేరడంతో దుర్వాసన వెదజల్లుతూ పరిసర ప్రాంతాలు కంపుకొడుతున్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మురుగు నీటిలోంచి వాహనాలు వెళ్లాల్సి రావడంతో ద్విచక్ర వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. రోడ్డుపై నడిచే పాదచారులు కూడా మురుగు నీటిని తప్పించుకుంటూ అవస్థలు పడుతున్నారు. ముఖ్యంగా వర్షాలు కురిసిన సమయంలో పరిస్థితి మరింత దారుణంగా మారుతోందని స్థానికులు చెబుతున్నారు. డ్రైనేజీ వ్యవస్థను పరిశీలించి, పొంగిపొర్లుతున్న మురుగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని మున్సిపల్ అధికారులను వాహనదారులు, స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. అధికారులు స్పందించి వెంటనే చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# ప్రెస్ క్లబ్ నిర్మాణానికి స్తలం కేటాయించాలి



**రేగొండ, ఆగస్టు 20 పీపుల్స్ డైరీ:** రేగొండ ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గం రేగొండ తహసిల్దార్ శ్వేత రావు ను గురువారం మర్యాదపూర్వకంగా కలిసింది. ఈ సందర్భంగా రేగొండ మండల జర్నలిస్టులు ప్రెస్ క్లబ్ భవన నిర్మాణానికి నియోజకవర్గ ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు,ఆదేశాల మేరకు స్థలం కేటాయించి, నిర్మాణానికి సహకరించాలని కోరుతూ వినతిపత్రం సమర్పించారు. కమిటీ సభ్యుల వినతిపై తహసిల్దార్ సానుకూలంగా స్పందించారు. ప్రెస్ క్లబ్ నిర్మాణానికి.మండల సర్వేయర్ కు ఆదేశాలు ఇస్తానని మండలంలో ఎక్కడైనా ప్రభుత్వ స్తలం పరిశీలించి సమాచారం అందిస్తానని తెలిపారు. ప్రెస్ క్లబ్ నిర్మాణానికి తన వంతు పూర్తి సహాయ సహకారాలు అందిస్తానని తహసిల్దార్ శ్వేత రావు హామీ ఇచ్చారు. నూతనంగా ఎన్నికైన ప్రెస్ క్లబ్ కమిటీ కి అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు సుంకరి శ్రీధర్, గౌరవ అధ్యక్షుడు నామాల రమేష్, గౌరవ కార్యదర్శి ఆకుల వెంకటేష్, కోశాధికారి బత్తుల ఆనంద్, ఉపాధ్యక్షులు పల్నాటి రాజు, గన్‌రెడ్డి కర్ణాకర్‌రెడ్డి, కార్యదర్శి గంగిరేణి రమేష్, కార్యవర్గ సభ్యులు బోయిని రాజు, బత్తుల వెంకటేశ్వర్లు, బండి సమ్మయ్య, వెంగళ రణధీర్, గుర్రం స్వరాజ్, బండారి తిరుపతి, ప్రవీణ్, గునిగంటి రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# మేడ్చల్‌లో ఘనంగా రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు



**మేడ్చల్ ఆగస్టు 20 (పీపుల్స్ డైరీ):-** నవభారత నిర్మాత, మాజీ ప్రధానమంత్రి, భారతరత్న స్వర్గీయ రాజీవ్ గాంధీ జయంతి వేడుకలను మేడ్చల్ పట్టణ కేంద్రంలో కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. గురువారం ఇందిరాగాంధీ విగ్రహం వద్ద రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ దేశంలో ఇన్ఫర్మేషన్ టెక్నాలజీకి ప్రాధాన్యం కల్పించి, యువతకు విస్తృతంగా ఉపాధి అవకాశాలు కల్పించడంలో రాజీవ్ గాంధీ కీలక పాత్ర పోషించారని కొనియాడారు. దేశ అభివృద్ధికి ఆయన తీసుకున్న నిర్ణయాలు ఎంతో దూరదృష్టితో కూడుకున్నవని అన్నారు. అలాగే గ్రామపంచాయతీలకు కేంద్ర ప్రభుత్వం నుంచి నేరుగా నిధులు అందేలా చర్యలు తీసుకుని గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి రాజీవ్ గాంధీ విశేష కృషి చేశారని పేర్కొన్నారు. యువతకు రాజీవ్ గాంధీ ఒక ఐకాన్‌గా నిలిచారని అన్నారు. రాజీవ్ గాంధీ ఆశయాలను ముందుకు తీసుకెళ్తున్న రాహుల్ గాంధీని ప్రధానమంత్రిని చేయడమే కాంగ్రెస్ కార్యకర్తల ముందున్న ప్రధాన కర్తవ్యమని నాయకులు అన్నారు. ఇందుకోసం యువత, పార్టీ కార్యకర్తలు సమష్టిగా పనిచేసేందుకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.

పీపుల్స్‌డైరీ
వరంగల్
శుక్రవారం, 21 ఆగస్టు 2026
సంపుటి : 18, సంచిక : 160


## నిరుపేద విద్యార్థులకు చేయూతనం దించిన బీఎస్పీ నాయకులు డాక్టర్ అంబాల ప్రభాకర్



**జమ్మికుంట ఆగస్టు 20 పీపుల్స్ డైరీ :** జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని కొత్తపల్లిలోని గార్డియన్ స్కూల్లో బుధవారం ప్రపంచ మానవతా దినోత్సవం సందర్భంగా నిరుపేద ముగ్గురు విద్యార్థులకు సుమారు పదివేల రూపాయల విలువ చేసే పుస్తకాలను తను సహాయం చేసి, దాతల సహకారంతో కొనిచ్చి ఉదారతను చాటుకున్న డాక్టర్ అంబాల ప్రభాకర్. ఈ సందర్భంగా పిల్లలనుద్దేశించి మాట్లాడుతూ మీరు కూడా భవిష్యత్తులో మంచి చదువులు చదివి గొప్ప గొప్ప డాక్టర్లు, ఇంజనీర్లు, సైంటిస్టులు, లాయర్లు, రాజకీయ నాయకులుగా ఉన్నత స్థానంలో నిలిచి సమాజానికి సేవ చేస్తూ సేవ భావాన్ని అలవర్చుకోవాలని డాక్టర్ అంబేద్కర్ ఆలోచన విధానాలతో నడుచుకోవాలని పే బ్యాక్ టు సొసైటీ అలవర్చుకొని ప్రజలకు సేవ చేయాలని అన్నారు అలాగే రానున్న దసరా పండుగ సందర్భంగా పిల్లలందరికీ ఆట వస్తువులు కొనిస్తానని హామీ ఇచ్చారు. వీరితో పాటు బీఎస్పీ సీనియర్ నాయకులు మారపల్లి మొగిలయ్య పాఠశాలకు 1016 రూపాయలు వితరణ చేశారు. ఈ సందర్భంగా పిల్లల్ని ఉద్దేశించి మొగిలయ్య మాట్లాడుతూ పిల్లలు క్రమశిక్షణతో పెరిగి భవిష్యత్తులో మంచి ఉన్నత స్థానంలో ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ మహమ్మద్ అంకూస్, ఉపాధ్యాయ బృందం కలిసి డాక్టర్ అంబాల ప్రభాకర్ ను ఘనంగా సన్మానించారు.

## శానిటేషన్ పై అవగాహన



**వీణవంక ఆగస్టు 21( పీపుల్స్ డైరీ) :** మండలం లోనో హిమ్మత్ నగర్ ఏంపి యుపిఎస్ పాఠశాలలో శానిటేషన్ లో భాగంగా విద్యార్థిని విద్యార్థులకు చేతులు కడుక్కోవడంపై శిక్షణ ఇచ్చారు. చేతులు పరిశుభ్రంగా కడుక్కోకపోతే వచ్చే అనర్ధాల గురించి విద్యార్థులకు వివరించారు. ఏఎన్ ఏం రాజేశ్వరి ఆరోగ్య సమస్యలు ఉన్నటువంటి విద్యార్థుల వివరాలు అడిగి రాసుకున్నారు. ఈ కార్యక్రమం లో ఆశా వర్కర్ సరిత. ప్రధానోపాధ్యాయులు గోనె సత్యం సీనియర్ ఉపాధ్యాయులు వేణు అంగన్వాడీ టీచర్లు లావణ్య స్వరూప ఆయమ్మ రాధమ్మ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

## శ్రీ కొత్తకొండ వీరభద్ర స్వామిని దర్శించుకున్న మంత్రి పొన్నం



**భీమదేవరపల్లి ఆగస్టు 20 (పీపుల్స్ డైరీ ) :** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం, కొత్తకొండ గ్రామంలో ప్రముఖ ప్రసిద్ధ పుణ్య క్షేత్రం శ్రీ వీరభద్ర స్వామి దేవస్థానాన్ని గురువారం హుస్నాబాద్ శాసనసభ్యులు, రాష్ట్ర రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ దర్శించుకున్నారు. ఆలయానికి విచ్చేసిన మంత్రి కి దేవస్థాన అధికారులు, అర్చకులు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీ వీరభద్ర స్వామివారికి ప్రత్యేక అభిషేకం నిర్వహించి, అమ్మవారికి కుంకుమార్చన పూజలు గావించారు. అనంతరం అర్చకులు మంత్రి కి వేదాశీర్వచనం అందించి, స్వామివారి తీర్థప్రసాదాలు, శేషవస్త్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన కార్యనిర్వాహణాధికారి కిషన్ రావు ఆలయ అర్చకులు, స్థానిక ప్రజాప్రతినిధులు నాయకులు పాల్గొన్నారు.

## మల్లారెడ్డి పల్లి లో ఘనంగా రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు

### అరటి పండ్లు పంచిన అమ్మ ఫౌండేషన్




**వీణవంక ఆగస్టు 21( పీపుల్స్ డైరీ)** మండలంలోని మల్లారెడ్డిపల్లి గ్రామానికి చెందిన అమ్మ ఫౌండేషన్ మల్లారెడ్డిపల్లి కాంగ్రెస్ కమిటీ సాంస్కృతిక సేన కరీంనగర్ జిల్లా కళాకారుల సంయుక్త నిర్వాహణలో రాజీవ్ గాంధీ జయంతిని పురస్కరించుకొని మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, అంగన్వాడి కేంద్రం పిల్లలకు, ప్రాథమిక ఉన్నత పాఠశాలలోని సుమారు 200 మంది విద్యార్థిని, విద్యార్థులకు అరటిపండ్లు పంపిణీ చేసారు. అనంతరం గోనెల సమ్మన్న ముదిరాజ్ మాట్లాడుతూ రాజీవ్ గాంధీ భారత దేశ ప్రధానిగా ఎనలేని సేవలు చేసి, దేశం కోసం తమ ప్రాణాలను త్యాగం చేసారని. ఈ సందర్భంగా వారి సేవలను గుర్తు చేసుకుంటు వారికి ఘనమైన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఫౌండేషన్ మల్లారెడ్డిపల్లి వ్యవస్థాపక అధ్యక్షులు గోనెల సమ్మన్న ముదిరాజ్, టీపీసీసీ సాంస్కృతిక సేన హుజురాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్, సింగర్ పొట్టాల శివకుమార్, అమ్మ ఫౌండేషన్ సభ్యులు గోనెల రుశికేష్(బన్నీ), రాయణవేణి సాత్విక్,

## కృషి విజ్ఞాన కేంద్రం జమ్మికుంటను సందర్శించిన ట్రైనీ కలెక్టర్

- కరీంనగర్ జిల్లా ట్రైనీ కలెక్టర్ శ్రీ పి హరిప్రసాద్ గురువారం జమ్మికుంటలోని కృషి విజ్ఞాన కేంద్రంను సందర్శించారు.



**జమ్మికుంట, ఆగస్టు 20, పీపుల్స్ డైరీ :** ఈ సందర్భంగా కేవీకేలో నిర్వహిస్తున్న వర్మీ కంపోస్ట్, వర్మీ వాష్, పశు గ్రాస పంటలు, నర్సరీ యూనిట్లను ఆయన పరిశీలించారు. అనంతరం ప్రకృతి వ్యవసాయ విధానం లో సాగు చేస్తున్న వరి, పత్తి, కంది మరియు వివిధ కూర గాయల క్షేత్రాలను సందర్శించి, పంటల సాగు విధానం మరియు కేవీకే ద్వారా రైతులకు అందిస్తున్న సాంకేతిక మార్గదర్శకాలను తెలుసుకున్నారు. అదేవిధంగా భూసార పరీక్ష కేంద్రం ద్వారా రైతులకు వారి యొక్క మట్టి పరిస్థితులను తెలియచేస్తూ మోతాదుకు మించి రసాయన ఎరువులు వాడకుండా కృషి చేయడం జరుగుతుందని తెలుసుకున్నారు. అలాగే, లితక్కువ పెట్టుబడితో స్థిరమైన వ్యవసాయాన్ని ప్రోత్సహిస్తూ, నేల ఆరోగ్యాన్ని పరిరక్షించే సగున పునరుత్పాదక సాంకేతిక విధానంలో నిర్వహిస్తున్న పరిశీలనా క్షేత్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఇటువంటి తక్కువ పెట్టుబడి, స్థిరమైన వ్యవసాయ విధానాలపై మరింత మంది రైతులకు అవగాహన కల్పించేలా విస్తృతంగా అవగాహనా కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. అనంతరం రైతులు పండించే ఉత్పత్తులకు విలువ జోడించి, ఆదాయాన్ని పెంచేందుకు ఉపయోగపడే సోలార్ డ్రైయర్ యూనిట్‌ను పరిశీలించారు. కేవీకే ద్వారా రైతులకే కాకుండా వ్యవసాయ విద్యార్థినీ, విద్యార్థులకు కూడా వ్యవసాయం మరియు అనుబంధ రంగాలలోని నూతన సాంకేతిక, శాస్త్రీయ అంశాలపై శిక్షణ, సలహాలు మరియు మార్గదర్శకత్వం అందించడం అభినందనీ యమని ట్రైనీ కలెక్టర్ పేర్కొన్నారు. "వ్యవసాయ రంగానికి అవసరమైన శాస్త్రీయ సాంకేతిక పరిజ్ఞానం, శిక్షణ, సలహాలు, ప్రదర్శనా క్షేత్రాలు మరియు అనుబంధ రంగాలపై మార్గదర్శకత్వాన్ని ఒకే వేదికపై అందిస్తూ, కేవీకే రైతులకు 'వ్యవసాయంలో వన్‌స్టాప్ సొల్యూషన్ సెంటర్'గా సేవలందిస్తోంది" అని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కేవీకే శాస్త్రవేత్తలు, సిబ్బంది సంబం ధిత అధికారులు మరియు వ్యవసాయ విద్యార్థిని విద్యార్థులు పాల్గొనడం జరిగింది.

## రాజీవ్ గాంధీ సేవలు చిరస్మరణీయం : గరిసెల సురేందర్ ముదిరాజ్



**మేడ్చల్ ఆగస్టు 20 (పీపుల్స్ డైరీ):-** గుండ్ల పోచంపల్లి, 299 డివిజన్ మాజీ ప్రధానమంత్రి, భారతరత్న స్వర్గీయ రాజీవ్ గాంధీ జయంతి వేడుకలను సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ గుండ్ల పోచంపల్లి 299 డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, తెలంగాణ రాష్ట్ర సర్పంచుల ఫోరం మాజీ అధికార ప్రతినిధి గరిసెల సురేందర్ ముదిరాజ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం గౌడవల్లిలోని రాజీవ్ గాంధీ విగ్రహానికి గరిసెల సురేందర్ ముదిరాజ్‌తో పాటు మేడ్చల్ మండల కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు గోమారం రమణారెడ్డి, ఇందిరమ్మ కమిటీ సభ్యులు పాలకుర్తి మురళి గౌడ్, దాసరి శంకర్ యాదవ్ తదితరులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా గరిసెల సురేందర్ ముదిరాజ్ మాట్లాడుతూ దేశ ప్రధానమంత్రిగా రాజీవ్ గాంధీ అందించిన సేవలు ఎనలేనివని కొనియాడారు. దేశాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపించేందుకు ఆయన ఎంతో ముందుచూపుతో అనేక సంస్కరణలకు శ్రీకారం చుట్టారని తెలిపారు. ఆధునిక భారతదేశ నిర్మాణానికి రాజీవ్ గాంధీ చేసిన కృషి చిరస్మరణీయమని పేర్కొన్నారు. దేశం కోసం తన ప్రాణాలను సైతం అర్పించిన మహనీయుడు రాజీవ్ గాంధీ అని, ఆయన ఆశయాలను కొనసాగించడమే ఆయనకు అందించే నిజమైన నివాళి అని సురేందర్ ముదిరాజ్ అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు గువ్వ రవి ముదిరాజ్, గుండ్ల పోచంపల్లి మాజీ సర్పంచ్ బేరి ఈశ్వర్, శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి ఆలయ కమిటీ అధ్యక్షులు గడిల కృష్ణారెడ్డి, గుండ్ల పోచంపల్లి యువజన కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీరంగవరం నవీన్ ముదిరాజ్, ఐ ఎన్ టి యు సి జిల్లా నాయకులు కావేరి శేఖర్ ముదిరాజ్, సేవాదళ్ అధ్యక్షులు చిల్ల సాయి ముదిరాజ్, ఎన్ ఎస్ యు ఐ జిల్లా నాయకులు గడిల రాఘవేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ డివిజన్ నాయకులు, సుతారిగూడ మాజీ ఉపసర్పంచ్ చిల్ల వెంకటేష్ ముదిరాజ్, కందాడి రవీందర్ రెడ్డి, చిన్ని కృష్ణ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## కీసర అభివృద్ధికి నిధులు ఎక్కడ ఆగాయి?-అధికారుల నిర్లక్ష్యమా,రాజకీయ కారణాలా?

### తుడుం శ్రీనివాస్, రాగుల రమేష్ ముదిరాజ్




**మేడ్చల్ ఆగస్టు 20 (పీపుల్స్ డైరీ ) :** గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో సర్కిల్ నంబర్--1గా ఉన్న కీసరలో అభివృద్ధి పనులు ఆశించిన స్థాయిలో ముందుకు సాగకపోవడంపై తుడుం శ్రీనివాస్, రాగుల రమేష్ ముదిరాజ్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. కీసర సర్కిల్‌కు అభివృద్ధి నిధుల మంజూరులో జరుగుతున్న జాప్యంపై అధికారులు ప్రజలకు స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. పక్కనే ఉన్న ఘట్కేసర్ సర్కిల్‌లో అభివృద్ధి పనులకు నిధులు మంజూరవుతూ పనులు కొనసాగుతున్నప్పటికీ.. కీసరలో మాత్రం పరిస్థితి ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్న చందంగా ఉందని వారు విమర్శించారు. కీసర అభివృద్ధికి అవసరమైన నిధులు ఎందుకు మంజూరు కావడం లేదని ప్రశ్నించారు. కీసర అభివృద్ధికి నిధులు ఎందుకు రావడం లేదు? ప్రభుత్వ స్థాయిలో నిధుల మంజూరులో జాప్యం జరుగుతోందా? లేక రాజకీయ కారణాలతో కీసర అభివృద్ధిని పక్కన పెడుతున్నారా? అనే అనుమానాలు ప్రజల్లో వ్యక్తమవుతున్నాయని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో కీసర ప్రజల సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లేందుకు తాము ముందుకొచ్చామని తుడుం శ్రీనివాస్, రాగుల రమేష్ ముదిరాజ్ తెలిపారు. కీసర సర్కిల్ కార్యాలయంలో అధికారులకు వినతిపత్రం అందజేసి, పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులను వెంటనే పూర్తి చేయడంతో పాటు అవసరమైన నిధులను తక్షణమే మంజూరు చేయాలని కోరారు. స్పందించకపోతే ప్రజల్లోకి తీసుకెళ్తాం అధికారులు ఈ అంశంపై స్పందించకపోతే ప్రజల తరఫున పోరాటాన్ని మరింత బలంగా ముందుకు తీసుకెళ్తామని వారు హెచ్చరించారు. అతి త్వరలో కీసరలో ప్రత్యేక ప్రెస్‌మీట్ నిర్వహించి నిధుల మంజూరు, అభివృద్ధి పనుల జాప్యానికి సంబంధించిన పూర్తి వివరాలను ప్రజల ముందుంచుతామని తెలిపారు. "కీసర అభివృద్ధికి నిధులు ఎక్కడ ఆగాయి? ఎవరి నిర్లక్ష్యం? ప్రజలకు సమాధానం చెప్పాల్సిందే" అని వారు డిమాండ్ చేశారు. కీసర అభివృద్ధిపై నెలకొన్న సందేహాలకు అధికారులు స్పష్టమైన సమాధానం ఇవ్వాలని, పెండింగ్ పనులకు నిధులు విడుదల చేసి ప్రజలకు మౌలిక సదు-పాయాలు కల్పించాలని వారు కోరారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించాలని వినతి



**మేడ్చల్ ఆగస్ట్ 20 (పీపుల్స్ డైరీ):-** తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (తపస్) మేడ్చల్ మండల శాఖ ఆధ్వర్యంలో ఎల్లంపేట మున్సిపాలిటీ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించడంతో పాటు అవసరమైన ఉపాధ్యాయులను నియమించాలని కోరుతూ మున్సిపల్ చైర్‌పర్సన్ లావుడియా శ్రీదేవికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు మెరుగైన విద్యా వాతావరణం కల్పించేందుకు అవసరమైన వసతులు సమకూర్చాలని, ఉపాధ్యాయుల కొరతను పరిష్కరించాలని తపస్ ప్రతినిధులు కోరారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని సంబంధిత అధికారులు సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో తపస్ రాష్ట్ర కార్యదర్శి గడప నవీన్, జిల్లా అసోసియేట్ అధ్యక్షులు రాంబాబు, మండల ప్రధాన కార్యదర్శి నమ్మి తిరుపతి, అత్వెల్లి స్కూల్ కాంప్లెక్స్ ఇన్‌చార్జ్ శ్రీమతి పెంటమ్మ తదితరులు పాల్గొన్నారు.

## కీసరలో ఘనంగా రాజీవ్ గాంధీ జయంతి

### యువతే దేశ భవిష్యత్.. రాజీవ్ గాంధీ ఆశయాలు నేటి తరానికి స్ఫూర్తి

**మేడ్చల్ ఆగస్టు 20 (పీపుల్స్ డైరీ) :** మాజీ ప్రధాని, భారతరత్న రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు కీసర డివిజన్--1 పరిధిలో ఘనంగా నిర్వహించారు. కీసర చౌరస్తాలో డివిజన్--1 కాంగ్రెస్ అధ్యక్షురాలు రామిడి స్వప్న విజయ్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ.. భారతదేశాన్ని ఆధునిక, సాంకేతిక ప్రగతి వైపు తీసుకెళ్లడంలో రాజీవ్ గాంధీ కీలక పాత్ర పోషించారని గుర్తుచేశారు. యువతే దేశ భవిష్యత్ అనే దృక్పథంతో యువతకు ప్రాధాన్యత కల్పించిన ఆయన ఆలోచనలు నేటి తరానికి స్ఫూర్తిదాయకమని అన్నారు. దేశంలో సాంకేతిక విప్లవానికి బాటలు వేయడంతో పాటు యువతకు కొత్త అవకాశాలు కల్పించేందుకు రాజీవ్ గాంధీ తీసుకున్న నిర్ణయాలు చరిత్రలో ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్నాయని పేర్కొన్నారు. ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లడమే ఆయనకు ఇచ్చే నిజమైన నివాళి అని అన్నారు. కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని రాజీవ్ గాంధీకి ఘన నివాళులర్పించారు. అనంతరం ఆయన దేశానికి చేసిన సేవలను స్మరించుకున్నారు.

## పోతిరెడ్డి పల్లి లో ఇందిరమ్మ ఇళ్ల మంజూరీ పత్రాలు అందజేత



**వీణవంక ఆగస్టు 21( పీపుల్స్ డైరీ) :** పోతిరెడ్డి పల్లిలో కాంగ్రెస్ నాయకులు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకంలో భాగంగా అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరీ పత్రాలను అందజేశారు. కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వం పేదల సొంతింటి కలను సాకారం చేసేందుకు ఈ పథకాన్ని అమలు చేస్తోందని వారు తెలిపారు. అలాగే అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు రాపర్తి సంధ్య, రాపర్తి రవి, కాంగ్రెస్ నాయకులు పంజాల సతీష్ గౌడ్, మధుకర్, రాపర్తి కొండల్, చేపూరి రాజు, బిక్షపతి, వార్డు సభ్యులు శ్రీధర్ రెడ్డి, చేపూరి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## నేరెళ్ల గ్రామంలో వ్యవసాయ వనరుల ప్రదర్శన

**కమలాపూర్ ఆగస్టు 20 (పీపుల్స్ డైరీ ) :** కమలాపూర్ మండల కేంద్రంలోని గూడూర్ రైతు వేదిక పరిధిలో ఉన్నటువంటి నేరెళ్ల గ్రామంలో ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయం విశ్వవిద్యాలయం, వరంగల్ కు చెందిన 4వ సంవత్సరం ఆర్ ఏ డబ్ల్యూ ఈ పి విద్యార్థుల కి కేటాయించిన గ్రామాలలో భాగగా నేరెళ్ల గ్రామం లో పి ఆర్ ఏ (గ్రామీణభివృద్ధి అవగాహనా కార్యక్రమం)నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వరంగల్ డీన్ డా. వి. రవీంద్ర నాయక్, టీ ఆర్ వి కె కోఆర్డినేటర్ నర్సయ్య, విశ్వవిద్యాలయ ప్రొఫెసర్లు, యశస్విని, సాయి శ్రీ, ఏఈవో ప్రశాంత్, గ్రామ సర్పంచ్ జెట్టి నాగలక్ష్మి సురేష్, గ్రామ ప్రజలు రైతులు తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు గ్రామపటంపై వనరుల చిత్రపటం పై చార్ట్ బార్ గ్రాఫ్ తదితరాలను రూపొందించారు. వాటి ద్వారా గ్రామంలోని వనరుల పరిస్థితులు గ్రామ అభివృద్ధికి సంబంధించిన అంశాల ను రైతులకు వివరించారు అలాగే గ్రామ అభివృద్ధికి సంబంధించిన వివిధ అంశాలపై రైతులకు అవగాహన కల్పించారు.




## ప్రతీ వర్షపు చుక్కను ఒడిసి పట్టాలి!

**- రతన్ సింగ్ ఠాకూర్, కొడిమాల శ్రీనివాసరావు**

**మట్టెవాడ, ఆగస్టు 20 (పీపుల్స్ డైరీ):** వరంగల్ యూత్ ఫర్ సొసైటీ ఆధ్వర్యంలో "రైన్ వాటర్ హార్వెస్టింగ్"పై అవగాహన కార్యక్రమం, ర్యాలీ నిర్వహించారు, ఈ ర్యాలీ గోపాలస్వామి గుడి దగ్గర నుండి పోచమ్మ మైదాన్ చౌరస్తా వరకు కొనసాగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా యూత్ ఫర్ సొసైటీ ఫౌండర్ కొడిమాల శ్రీనివాసరావు, ప్రముఖ పర్యావరణ వేత్త ప్రొఫెసర్ రతన్ సింగ్ ఠాకూర్ విచ్చేసి ర్యాలీని ప్రారంభిస్తూ ప్రస్తుత వాతావరణం లెనినో ప్రభావంతో నడుస్తున్నదని దీనివల్ల వర్షపాతం సాధారణ కంటే తక్కువ ఎండలు ఎక్కువగా ముఖ్యంగా నీటి కొరత ఏర్పడుతుందని కావున ప్రతి వర్షపు చుక్కను ఒడిసిపట్టి భూగర్భ జలాలను పెంచుకొని భవిష్యత్తులో నీటి కొరత రాకుండా చూడాలని సూచించారు. దీనికోసం ప్రతి ఒక్కరూ తమ తమ ఇంటి లోపల ఇంకుడు గుంతలను ఏర్పాటు చేసుకొని ఇంటి పైన పడే ప్రతీ వర్షపు చుక్కను ఇంకుడు గుంతలో చేరే విధంగా చేసుకొని భూగర్భ జలాలను పెంచుకొని నీటి కొరతను నివారించవచ్చునని అన్నారు. ఈ సందర్భంగా స్థానిక కార్పొరేషన్ అధికారులు ప్రతి ఇంటి నిర్మాణంలో ఇంకుడు గుంత ఉంటేనే పర్మిషన్ అనే నిబంధనలు ఉన్నాయని దీనిని 100% పాటించాలని అధికారులకు విజ్ఞప్తి చేశారు. ముఖ్యంగా యూత్ ఫర్ సొసైటీ బాధ్యులు తమ తమ ప్రాంతాలలో, వార్డులలో ప్రజలకు వర్షపు చుక్క ఒడిసి పట్టే విధంగా చైతన్యం కల్పించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో యూత్ ఫర్ సొసైటీ వరంగల్ బాధ్యులు దేవిశ్రీ ప్రసాద్, మొహమ్మద్ ఫయాజ్, సాకేత్ ఆధ్వర్యంలో వివిధ కళాశాలల నుండి వాలంటీర్లు రుత్విక్ ,విష్ణు, దుర్గాప్రసాద్, నీరజ్, రోహిత్, దీక్షిత్, నవీన్, సూర్య, అప్సాన్, రాఘవ, నవదీప్, ఆరిఫ్, యాసీన్, సాయి సిద్ధార్థ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌ను బద్నాం చేస్తే ఊరుకోం?

**చిల్లర రాజకీయాలు మానుకోండి - టీపీసీసీ సభ్యుడు పెండెం రామానంద్**

**అనుమతులు తీసుకోవడం మీకు చేతకాకపోతే చెప్పండి? మేమే కాంస్య విగ్రహాన్ని పెడతాం ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డిపై నిందలు వేస్తూ అసత్య అరోపణలు చేస్తే నాలుకలను కత్తిరిస్తాం!**



**నర్సంపేట, ఆగస్టు 20 (పీపుల్స్ డైరీ) :** నర్సంపేటలో దివంగత మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి విగ్రహాన్ని తొలగింపు విషయంలో కాంగ్రెస్ పార్టీకి ఎలాంటి సంబంధం లేదని, ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డిపై నిందలు వేస్తూ అసత్య అరోపణలు చేస్తే నాలుక కత్తిరిస్తామని టీపీసీసీ సభ్యుడు పెండెం రామానంద్ హెచ్చరించారు. నర్సంపేట పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో టీపీసీసీ సభ్యుడు పెండెం రామానంద్ మాట్లాడారు. మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి విగ్రహం తొలగింపు అంశంపై కాంగ్రెస్ పార్టీని బద్నాం చేస్తే సహించేది లేదని అన్నారు. పెద్ది సుదర్శన్ రెడ్డి విగ్రహాన్ని కాంగ్రెస్ పార్టీ సహకారంతో తామే ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఓంకార్ మరణించిన సమయంలో పట్టించుకోని అనాటి ప్రభుత్వం.. మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి మృతిచెందినప్పుడు ప్రభుత్వ లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహించిందని రామానంద్ అన్నారు. ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి గత 30 ఏళ్లుగా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు. కేరాఫ్ అడ్రస్ లేని వారు కూడా ఎమ్మెల్యే దొంతి గురించి మాట్లాడుతున్నారని విమర్శించారు. ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి బతికుండగానే బీఆర్ఎస్ నాయకులు దిష్టిబొమ్మలు దహనం చేయడం, దహన సంస్కారాలు నిర్వహించడం దురదృష్టకరమన్నారు. నియోజకవర్గంలో అల్లర్లు సృష్టించేందుకు బీఆర్ఎస్ నాయకులు శవ రాజకీయాలు చేస్తున్నారని ఆరోపించారు. నర్సంపేటలో బీఆర్ఎస్ పార్టీకి నాయకత్వం, దిశానిర్దేశం లేకుండా పోయిందని విమర్శించారు. గత 15 రోజులుగా బీఆర్ఎస్ నాయకులు మరణాన్ని రాజకీయాలకు ఉపయోగించుకుంటున్నారని రామానంద్ ఆరోపించారు. ఎలాంటి అనుమతులు లేకుండా హడావుడిగా పెద్ది సుదర్శన్ రెడ్డి విగ్రహాన్ని ఏర్పాటు చేయడం వెనుక ఉద్దేశం ఏమిటని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ సహకారంతో పెద్ది సుదర్శన్ రెడ్డి విగ్రహాన్ని ఏర్పాటు చేసేందుకు తాము సిద్ధంగా ఉన్నామని తెలిపారు. పెద్ది సుదర్శన్ రెడ్డికి రాజకీయంగా అవకాశం కల్పించి, జెడ్పీటీసీగా చేసిన ఘనత ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డిదేనని రామానంద్ పేర్కొన్నారు. ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డిని లక్ష్యంగా చేసుకుని బీఆర్ఎస్ నాయకులు చేస్తున్న విమర్శలను ఆయన తీవ్రంగా ఖండించారు. కాంగ్రెస్ పార్టీతో లబ్ధి పొందిన తక్కళ్లపల్లి రవీందర్‌రావు.. పెద్ది సుదర్శన్‌రెడ్డి మృతిపై దొంగ నాటకాలతో కన్నీళ్లు పెడుతున్నారని పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు పంబి వంశీతో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు విమర్శించారు. ఈ సమావేశంలో నర్సంపేట మండల పార్టీ అధ్యక్షుడు కత్తి కిరణ్ గౌడ్, మాజీ ఎంపిటిసి నర్సంపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు చింతల సాంబార్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు మాజీ కౌన్సిలర్ వేముల సాంబయ్య గౌడ్, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు కర్నాటి పార్వతమ్మ,కౌన్సిలర్ బీరం భరత్ రెడ్డి, నర్సంపేట నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తుమ్మలపెల్లి సందీప్, నర్సంపేట పట్టణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ధోని కీర్తన, నర్సంపేట పట్టణ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బైరి మురళీ, నర్సంపేట మండల కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి గజ్జి రాజు, నర్సంపేట పట్టణ కాంగ్రెస్ కార్యదర్శులు చిప్ప నాగ, మోటం రవి, మాజీ ఎంపీటీసీ కాట ప్రభాకర్, పిన్నింటి కిరణ్ కుమార్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## విజేతలకు బహుమతులు ప్రదానం చేసిన కమిషనర్




**మట్టెవాడ, ఆగస్టు 20 (పీపుల్స్ డైరీ) :** క్రీడలు ఉద్యోగుల్లో శారీరక దారుఢ్యాన్ని పెంపొందించడంతో పాటు మానసిక ఉల్లాసాన్ని, క్రమశిక్షణను పెంచుతాయని బల్దియా కమిషనర్ టి.వెంకన్న అన్నారు. స్పోర్ట్స్ కౌన్సిల్, ఓఎంసీ సర్కిల్, తెలంగాణ ట్రాన్స్‌కో డిస్కం, వరంగల్ ఆధ్వర్యంలో బల్దియా ఇండోర్ స్టేడియంలో ఈ నెల 18 నుంచి 20వ తేదీ వరకు నిర్వహించిన ఇంటర్ సర్కిల్ బ్యాడ్మింటన్ (పురుషులు, మహిళలు), ఫుట్‌బాల్ (పురుషులు) టోర్నమెంట్ 2026--27 ముగింపు కార్యక్రమానికి గురువారం కమిషనర్ ముఖ్య అతిథిగా హాజరై విజేతలకు బహుమతులు, ట్రోఫీలను ప్రదానం చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ వెంకన్న మాట్లాడుతూ ఉద్యోగులలో క్రీడా ప్రతిభను వెలికితీసేందుకు, ఆరోగ్యకరమైన జీవనశైలిని ప్రోత్సహించేందుకు ఇలాంటి క్రీడా పోటీలు దోహదపడతాయని, క్రీడల్లో పాల్గొనడం ద్వారా టీమ్ వర్క్, నాయకత్వ లక్షణాలు, సమయపాలన, క్రమశిక్షణ వంటి ఉత్తమ లక్షణాలు అలవడతాయని అన్నారు. గెలుపు కంటే క్రీడా స్ఫూర్తితో పోటీల్లో పాల్గొనడం ముఖ్యమని, గెలుపు ఓటములను సమానంగా స్వీకరించి మరింత పట్టుదలతో ముందుకు సాగాలని క్రీడాకారులకు సూచించారు. ప్రజలకు అత్యవసర వేళలో 24/7 సేవలు అందించడానికి బల్దియా, ట్రాన్స్కో విభాగాలు ముందంజలో ఉంటాయని, సిబ్బందికి ఇలాంటి క్రీడలు ఎంతో ఉపయుక్తమని, ఒక క్యాలెండర్ ఇయర్‌లో పగడ్బందీగా పోటీలను నిర్వహించడం ప్రశంసనీయం అని, ఇట్టి క్రీడా పోటీలను విజయవంతంగా నిర్వహించిన నిర్వాహకులను, పాల్గొన్న క్రీడాకారులను ఈ సందర్భంగా కమిషనర్ అభినందించారు. ఈ సందర్భంగా వివిధ క్రీడాంశాల్లో విజేతలుగా నిలిచిన క్రీడాకారులకు కమిషనర్ చేతుల మీదుగా బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో చీఫ్ ఇంజనీర్ మురళి సాగర్, ఎన్.పిడిసిఎల్ జీఎం హేమంత్ కుమార్, ఎస్ఈలు రవీంద్ర, శ్రీనివాసులు, టివి రావు, ఎస్ఏఓ దేవేందర్ రెడ్డి, విద్యుత్ సౌధ స్పోర్ట్స్ అధికారి జగన్నాథ్, స్పోర్ట్స్ జనరల్ సెక్రెటరీ వరంగల్ రాజారెడ్డి, ఎస్ఎఫ్ఓ రాజేశ్వర్ రావు, స్పోర్ట్స్ నిర్వహణ సభ్యులు శ్యామ్, నరేష్, వెంకటేష్, సృజన, ట్రాన్స్‌కో అధికారులు, స్పోర్ట్స్ కౌన్సిల్ ప్రతినిధులు, క్రీడాకారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## ఘనంగా ఏఐవైఎఫ్ వరంగల్ జిల్లా నాల్గవ మహాసభలు

**ఏఐవైఎఫ్ అధ్యక్ష కార్యదర్శులుగా సుధీర్, సాంబమూర్తి**





**మట్టెవాడ, ఆగస్టు 20 (పీపుల్స్ డైరీ) :** ఏఐవైఎఫ్ (అఖిల భారత యువజన సమాఖ్య) వరంగల్ జిల్లా నాల్గవ మహాసభలు వరంగల్ జిల్లా శివనగర్ తమ్మెర భవన్లో ఘనంగా నిర్వహించారు. ఈ మహాసభలో గురువారం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మహాసభకు అధ్యక్షత వహించిన ధర్మారపు సాంబమూర్తి ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా మస్కా సుధీర్, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నిక చేశారు. మొత్తం 21 మంది సభ్యులతో కూడిన నూతన జిల్లా కమిటీని ఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ వలీ వుల్లా ఖాద్రీ, ఏఐవైఎఫ్ జిల్లా నిర్మాణ బాధ్యులు దండు లక్ష్మణ్ ప్రకటించారు. ఈ సందర్భంగా నూతన ప్రధాన కార్యదర్శి ధర్మారపు సాంబమూర్తి మాట్లాడుతూ దేశంలో 67 సంవత్సరాలుగా ఏఐవైఎఫ్ అనేక సమరశీల పోరాటాలు నిర్వహిస్తోందన్నారు. దేశంలో బిజెపి పాలక పార్టీ నిరుద్యోగ యువతను మోసం చేసే విధంగా 2014కు ముందు సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలను కల్పిస్తామని చెప్పి అధికారంలోకి వచ్చింది, ఉద్యోగాలను కల్పించకపోగా ఉన్న ఉద్యోగాలను తొలగించే విధంగా ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణ చేస్తుంది తద్వారా ఉన్న ఉద్యోగ ఉపాధి కోల్పోయి యువత నిరుద్యోగిగానే మిగిలిపోతున్నారని వాపోయారు. బిజెపి పాలనలో ప్రతిష్టాత్మకంగా నిర్వహించే పరీక్షలను సైతం లీకేజీలమయం చేస్తూ విద్యార్థుల భవిష్యత్తును అంధకారంలోకి నెట్టివేస్తుందని విమర్శించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఒకేసారి రెండు లక్షల ఉద్యోగాలను భర్తీ చేస్తామన్నారు కానీ మన రాష్ట్రంలో ఖాళీగా ఉన్న ఉద్యోగాలను తక్షణమే భర్తీ చేయాలని పోలీసు నియామకాలను 7,000 నుండి 20 వేలకు పెంచాలని కోరారు. మహాసభలో ఉపాధ్యక్షులుగా సోమారపు నవీన్, జగదీష్, సహాయ కార్యదర్శులుగా ఎండి.యాకూబ్, ఎండి.అబ్బు, కోశాధికారిగా గణేష్, కార్యవర్గ సభ్యులు, కౌన్సిల్ సభ్యులు ఎన్నికయ్యారు. నూతన కమిటీ నియామకం విజయవంతం కావడానికి సహకరించిన సిపిఐ జిల్లా కార్యదర్శి షేక్ బాషుమియా, సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మేకల రవి, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి పనాస ప్రసాద్, డిహెచ్.పిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి సంగి ఏలేందర్, ఏఐటియూసి జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శి చెన్నకేశవులు, గన్నారపు రమేష్, ఏఐటియూసి జిల్లా ఉపాధ్యక్షులు తాళ్లపల్లి జాన్ పాల్, పిఎన్ఎం జిల్లా కార్యదర్శి కృష్ణ, బీసీ హక్కుల సాధన సమితి బాధ్యత కుమారస్వామిలకు జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శి సుధీర్, సాంబమూర్తి ధన్యవాదాలు తెలియచేశారు.

## వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ చూపండి : ఎంఈఓ



**కేసముద్రం, ఆగస్టు 20 (పీపుల్స్ డైరీ) :** తాళ్ల పూస పల్లి స్కూల్ కాంప్లెక్స్ ను సందర్శించిన ఎంఈఓ కాలేరు యాదగిరి మాట్లాడుతూ పాఠశాలలో తరగతుల వారిగా వెనుకబడిన విద్యార్థులను గుర్తించి వారికి ప్రత్యేకంగా రెమిడీయేషన్ కార్యక్రమం నిర్వహించాలన్నారు వారికి సులభంగా అర్థమయ్యే విధంగా చక్కని టిఎల్ఎం తయారు చేయాలన్నారు కృత్యాల ద్వారా బోధన చేయాలన్నారు కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు కోట కనకయ్య మాట్లాడుతూ ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలన్నారు పాఠశాలలోని అన్ని రికార్డులు సక్రమంగా నిర్వహించాలన్నారు. విద్యాధికారులు పర్యవేక్షణ బృందాలు పరిశీలించే అంశాలను వివరించారు. కార్యక్రమంలో అసిస్టెంట్ సెక్రటరీ గోపాల శ్రీధర్ రిసోర్స్ పర్సన్ యేదునూరి అశోక్ వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## రైతులు ఆన్లైన్ పోర్టల్‌లో నమోదు చేసుకోవాలి : ఏఈఓ



**చిట్యాల,ఆగస్టు 20 (పీపుల్స్ డైరీ) :** 2026-2027 వానాకాలం సీజన్‌లో సన్న రకం వరి సాగు చేస్తున్న రైతులు తాము విత్తనాలు కొనుగోలు చేసిన డీలర్ వద్ద విత్తనాల కొనుగోలు వివరాలను ఆన్లైన్ పోర్టల్‌లో తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని మండల వ్యవసాయ విస్తరణ అధికారి చిర్ర సన్నీ గౌడ్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం గుర్తించిన 7 సన్న రకం వరి వంగడాల్లో రైతులు ఏ పంట వేశారో విత్తనాలు కొనుగోలు చేసిన అదే డీలర్ వద్ద ఆన్లైన్ పోర్టల్ లో నమోదు చేసుకోవాలని లేనిపక్షంలో వారికి ప్రభుత్వం అందించే రూ. 500 బోనస్ వర్తించదు అన్నారు.

## న్యాయం కోసం పోరాడితే గొంతు నులిమేస్తారా

**మహబూబాబాద్ సిఐ రఘుపతి రెడ్డిని సస్పెండ్ చేయాలి - కామగోని శ్రవణ్**

**కేసముద్రం, ఆగస్టు 20 (పీపుల్స్ డైరీ) :** మండల కేంద్రంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ఎదుట డెమొక్రటిక్ స్టూడెంట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా డెమోక్రటిక్ స్టూడెంట్స్ అసోసియేషన్ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ కాములోని శ్రావణ్ మాట్లాడుతూ ఇటీవల తెలంగాణ రాష్ట్ర క్యాబినెట్ లో శక్తి స్కీం ద్వారా 97 జీవోను తీసుకొని వచ్చి పాలిటెక్నిక్ విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతుందని పాలిటెక్నిక్ విద్యని శక్తిలో విలియం చేస్తే పాలిటెక్నిక్ చదివిన విద్యార్థులు లాటరల్ విధానం ద్వారా బీటెక్ ఆపై చదువులకు వెళ్లే మార్గం లేదని దీనివలన విద్యార్థులు పై చదువులకు తీవ్రంగా ఇబ్బంది మాత్రమే కాకుండా వారి జీవితాలు ప్రశ్నార్థకంగా మారుతాయి అని అదేవిధంగా స్కిల్ యూనివర్సిటీకి పాలిటెక్నిక్ విద్యార్థులను అనుబంధం చేయడం సిగ్గుచేటు అని అన్నారు ప్రైవేట్ కార్పొరేట్ కంపెనీలకు విద్యార్థులను లేబర్లుగా మార్చే ప్రయత్నంలో భాగమే ఈ శక్తి స్కీం జీఓ నెంబర్97 వెంటనే దీనిని విరమించుకోవాలని డిమాండ్ చేశారు మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయం ముట్టడి కార్యక్రమంలో శాంతియుతంగా నిరసన చేస్తున్న పాలిటెక్నిక్ విద్యార్థులను అడ్డుకొని తోపులాటలో విద్యార్థుల గొంతు నులిమివేసిన మహబూబాబాద్ సిఐ రఘుపతి రెడ్డిని వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు లేని యెడల పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో డీఎస్ఏ నాయకులు శివ, కమల్, జాషువా,వెంకటేశ్,సంపత్, సుమన్,గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు




## నల్లబెల్లిలో ఉచిత కంటి వైద్య శిబిరం



**నల్లబెల్లి, ఆగస్ట్ 20 (పీపుల్స్ డైరీ) :** నల్లబెల్లి మండల కేంద్రంలోని సుమంగళి ఫంక్షన్ హాల్‌లో శంకర కంటి ఆసుపత్రి, జనతా ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో 2వ విడత ఉచిత కంటి వైద్య శిబిరం గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ శిబిరానికి సుమారు 600 మంది ప్రజలు హాజరై కంటి పరీక్షలు చేయించుకున్నారు.నిపుణులైన వైద్యులు కంటి పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి చికిత్స, వైద్య సలహాలు అందించారు. కంటి శస్త్రచికిత్స అవసరమైన వారిని గుర్తించి, తదుపరి చికిత్స కోసం ఎంపిక చేశారు. ఈ సందర్భంగా జనతా ట్రస్ట్ చైర్మన్ డా. గోగుల రాణా ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ.. "ఆర్థిక స్తోమత లేక వైద్యం పొందలేని పేద ప్రజలకు అండగా నిలవడమే జనతా ట్రస్ట్ ప్రధాన లక్ష్యం. కంటి సమస్యలతో బాధపడుతున్న ప్రతి ఒక్కరికీ అవసరమైన వైద్య సహాయం అందించే వరకు మా సేవా కార్యక్రమాలు కొనసాగుతాయి" అని అన్నారు. "ఆరోగ్యమే మహాభాగ్యం. డబ్బు లేక ఏ పేదవాడు కూడా వైద్యానికి దూరం కాకూడదు. ప్రజలకు అండగా నిలవడమే జనతా ట్రస్ట్ లక్ష్యం" అని తెలిపారు. శిబిరాన్ని విజయవంతం చేసిన శంకర కంటి ఆసుపత్రి వైద్య బృందానికి, జనతా ట్రస్ట్ సభ్యులకు, అలాగే పెద్ద ఎత్తున హాజరై సహకరించిన నల్లబెల్లి మండల ప్రజలకు డా. గోగుల రాణా ప్రతాప్ రెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జనతా ట్రస్ట్ సభ్యులు పాల్గొని, శిబిరం విజయవంతంగా నిర్వహించడంలో తమ వంతు సహకారం అందించారు. ప్రజల ఆరోగ్యమే ప్రథమ లక్ష్యంగా.. సేవే సంకల్పంగా.. జనతా ట్రస్ట్ ఆధ్వర్యంలో మరిన్ని ఉచిత వైద్య సేవా కార్యక్రమాలను కొనసాగిస్తామని తెలిపారు.

## మెడికల్ కళాశాలకు పెద్ది సుదర్శన్ రెడ్డి పేరు పెట్టాలి

**బీఆర్ఎస్ డిమాండ్**



**నర్సంపేట, ఆగస్టు 20 (పీపుల్స్ డైరీ) :** నర్సంపేట, ఆగస్టు 20: దివంగత మాజీ ఎమ్మెల్యే, తెలంగాణ ఉద్యమకారుడు, నర్సంపేట అభివృద్ధి ప్రదాత పెద్ది సుదర్శన్‌రెడ్డిపై కాంగ్రెస్ ప్రభుత్వానికి నిజమైన గౌరవం, చిత్తశుద్ధి ఉంటే విగ్రహాల రాజకీయాలు చేయకుండా నర్సంపేట మెడికల్ కళాశాల జిల్లా ఆసుపత్రికి ఆయన పేరు పెట్టాలని బిఆర్ ఎస్ పట్టణ అధ్యక్షుడు నాగెల్లి వెంకట నారాయణ డిమాండ్ చేశారు. గురువారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, పెద్ది సుదర్శన్ రెడ్డి విగ్రహం తొలగింపు ఘటనలో కాంగ్రెస్ పార్టీకి సంబంధం లేదని చెప్పడం ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నమేనని అన్నారు. కాంగ్రెస్ పార్టీకి ఎలాంటి సంబంధం లేకపోతే స్థానిక వార్డు కాంగ్రెస్ కౌన్సిలర్ భర్త పొన్నాల ప్రకాష్ కమిషనర్‌కు ఫిర్యాదులు చేయడం ఎలా జరిగిందని ప్రశ్నించారు. అధికార బలంతో, పోలీసు యంత్రాంగాన్ని అడ్డు పెట్టుకుని అర్థరాత్రి వేళల్లో భారీ పోలీసు బలగాలను మోహరించి, పార్టీ నాయకులు, కార్యకర్తలను గృహనిర్బంధాలు చేసి విగ్రహాన్ని తొలగించడం ప్రజాస్వామ్య విరుద్ధ చర్య అని విమర్శించారు. ప్రజల మనోభావాలను దెబ్బతీసే విధంగా వ్యవహరించడం బాధాకరమన్నారు. పెద్ది సుదర్శన్ రెడ్డి నర్సంపేట ప్రాంతానికి మెడికల్ కళాశాల, జిల్లా ఆసుపత్రి, రోడ్లు, సాగునీటి సదుపాయాలు, విద్యా రంగంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు తీసుకువచ్చారని గుర్తు చేశారు. ఆయన చేసిన సేవలను భవిష్యత్ తరాలకు తెలియజేయాలంటే మెడికల్ కళాశాలకు ఆయన పేరు పెట్టడమే సరైన నివాళి అవుతుందన్నారు. కార్యక్రమంలో బిఆర్ ఎస్ జిల్లా అధ్యక్షుడు గోనె యువరాజు, కౌన్సిలర్లు రాయిడి కీర్తి దుశాంత్ రెడ్డి, మండల శ్రీదేవి శ్రీనివాస్, శివరాత్రి స్వామి, దోమ్మటి రమ్య సంతోష్, మహిళా విభాగం పట్టణ అధ్యక్షురాలు వాసం కరుణ, మాజీ కౌన్సిలర్ నాగిశెట్టి ప్రసాద్, బండి ప్రవీణ్, పెండం వెంకటేశ్వర్లు, తాళ్లపల్లి రాంప్రసాద్, నాయిని వేణుచంద్, సంపంగి సాలయ్య, మంద ప్రసాద్, పైసా ప్రవీణ్, బైరి నాగరాజు, మోతే తిరుపతి రెడ్డి, బీరం నాగిరెడ్డి, బొల్లెపెల్లి కమల్, పల్నాటి సందీప్, వాసం నాగరాజు, సుందరగిరి క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

# ఐటీ విప్లవానికి నాంది పలికిన నేత రాజీవ్‌గాంధీ

**పరకాల నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మాదాసి శ్రీధర్**



**ఆత్మకూర్, ఆగస్టు 20 (పీపుల్స్ డైరీ) :** ప్రపంచ దేశాలకు దీటుగా భారతదేశాన్ని అభివృద్ధి చేయాలనే దృఢసంకల్పంతో ఐటీ విప్లవాన్ని తీసుకువచ్చిన నేత దివంగత మాజీ ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ అని పరకాల నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మాదాసి శ్రీధర్ అన్నారు. గురువారం ఆత్మకూరు మండల కేంద్రంలో దివంగత ప్రధానమంత్రి భారతరత్న రాజీవ్ గాంధీ 82వ జయంతి సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు రేవూరి జలంధర్ రెడ్డి ఆధ్వర్యంలో పాల్గొని రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించిన అనంతరం కేకులు కట్ చేసి పార్టీ కార్యకర్తలకు నాయకులకు ప్రజలకు పండ్లను స్వీట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాదాసి శ్రీధర్ మాట్లాడుతూ భారతదేశం సంక్షేమం కోసం దివంగత ప్రధాన మంత్రులు నెహ్రూ, ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీ లు భారతదేశాన్ని ప్రపంచ దేశాలకు దీటుగా అభివృద్ధి చేసిన ఘనత దక్కుతుందన్నారు. దేశంలో 18 సంవత్సరాలకు ఓటు హక్కును కల్పించి,గ్రామాలు అభివృద్ధి చెందేలా చట్టాల సవరణ చేసి, ఐటీ టెలికాం రంగాలను అభివృద్ధి చేసిన ఘనత రాజీవ్ గాంధీదే అని కొనియాడారు. రాజీవ్ గాంధీ కన్న కలలను ఆయన ఆశయాలను మనం కొనసాగించాలని పరకాల నియోజకవర్గం శ్రీధర్ పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శులు మార్క రజనీకర్,కక్కెర్ల రాధిక రాజు,చిదిరాల శ్రీనివాస్ రెడ్డి,గ్రామ అధ్యక్షులు తాళ్ల కిరణ్,సర్పంచులు ఎలుకటి రవి, మోలా,అప్పారావు, కిసాన్ సెల్ మండల అధ్యక్షులు రేవూరి జయపాల్ రెడ్డి, సీనియర్ నాయకులు ఉప్పల సుదర్శన్,కోల రమేష్, కాడబోయిన రవి,వడ్డేపల్లి ప్రసాద్,గుండెబోయిన శ్యామ్,కోల రంపాల్,సతీష్, మంతుర్తి రవి,అలవాల రవి యూత్ నాయకులు మహమ్మద్ కరీం,షరీఫ్ రాజిరెడ్డి వివిధ గ్రామాల ఉపసర్పంచ్లు మండల అధ్యక్షులు మండల నాయకులు ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మాజీ ప్రధాని రాజీవ్ జయంతి వేడుకలు..

**మట్టెవాడ, ఆగస్టు 20 (పీపుల్స్ డైరీ):** మాజీ ప్రధానమంత్రి స్వర్గీయ రాజీవ్ గాంధీ 82వ జయంతి సందర్భంగా వరంగల్ సీకేఎం ప్రసూతి ఆసుపత్రిలో మాజీ కార్పొరేటర్ జారతి రమేష్ ఆధ్వర్యంలో ప్రసూతి మహిళలకు, గర్భిణీ స్త్రీలకు పండ్లు పంపిణీ చేశారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోపాల నవీన్ రాజ్, వరంగల్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మీసాల ప్రకాష్ చేతుల మీదుగా దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గోపాల నవీన్ రాజ్, మీసాల ప్రకాష్ లు మాట్లాడుతూ 1984లో రాజీవ్ గాంధీ భారత ప్రధానమంత్రి పదవి చేపట్టారు. రాజీవ్ గాంధీ భారత ప్రభుత్వంలో ఆధునీకరణ, ఉదారీకరణపై దృష్టి సారించి కంప్యూటర్లు, టెలికమ్యూనికేషన్ వంటి రంగాల్లో అతి ముఖ్యమైన సంస్కరణలను ప్రవేశ పెట్టారన్నారు. రాజీవ్ గాంధీని భారతదేశంలో సమాచార విప్లవ పితామహుడిగా పరిగణిస్తారు. దేశంలో కంప్యూటరైజేషన్, టెలికమ్యూనికేషన్ విప్లవ ఘనత ఆయనకే దక్కుతుంది. స్థానిక స్వపరిపాలన సంస్థల్లో ఆ రోజుల్లోనే మహిళలకు 33శాతం రిజర్వేషన్లు కొరకు కృషి చేశారని కొనియాడారు. రాజీవ్ గాంధీ ఓటు హక్కును 21 ఏళ్ల నుండి 18 ఏళ్లకు తగ్గించి, యువతకు ఎన్నికల్లో ఓటు హక్కు కల్పించారని వారన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ సోమిశెట్టి ప్రవీణ్, నాయకులు భాషపాక సదానందం, జారతి వెంకటేశ్వర్లు, ఇనుగాల శరత్, గూడ శారద, షాబోతు యోగి, షాబోతు రాజా దీప్, పోలేపాక యాకోబ్, పెద్ద గోపి, వరయోగుల శ్రీనివాస్, సందీప్, రజిత, తిరుమల్, అరుణ, రజని, భాగ్యమ్మ, సరోజన, వజ్రమ్మ, రాజేష్, క్రాంతి, వేణు పాల్గొన్నారు.



## దేశ యువతకు స్ఫూర్తి రాజీవ్ గాంధీ

**కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డి**



**శాయంపేట, ఆగస్టు 20 (పీపుల్స్ డైరీ) :** భారతదేశ యువత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీని స్ఫూర్తిగా తీసుకోవాలని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డి అభిప్రాయపడ్డారు.గురువారం మాజీ ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ 82వ జయంతి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం బుచ్చిరెడ్డి మాట్లాడుతూ దేశం కోసం రాజీవ్ గాంధీ చేసిన సేవలు చారిత్రాత్మకమని వ్యాఖ్యానించారు. ఐటీ అభివృద్ధి కోసం ఆయన చేసిన సేవలను కొనియాడారు. విప్లవాత్మకమైన చైతన్యానికి కారణం, ఇండియా ప్రపంచంతో పోటీ పడుతుందని గుర్తించింది,టెక్నాలజీ మాత్రమే కాకుండా సామాజిక చైతన్యం ఉన్న వ్యక్తి రాజీవ్ గాంధీ అని వెల్లడించారు. మహిళలకు ప్రాధాన్యం ఉండాలని మహిళా సాధికారతకు అడుగులు వేసినవారు రాజీవ్ గాంధీ అని అన్నారు.. ఈ కార్యక్రమంలో సర్పంచులు సదర్ లాల్ ,సతీష్, లక్ష్మణరావు నాయకులు చల్లా చక్రపాణి, చిందం రవి , వైనాల కుమారస్వామి, నిమ్మల రమేష్, కొమ్ముల భాస్కర్, బాసని ప్రకాష్, వలీ హైదర్,మారపల్లి కట్టయ్య, వరదరాజు ,సుదర్శన్, దామెరకొండ కొమురయ్య, బాసని మార్కండేయ, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు

**గణపురం, ఆగస్టు 20 (పీపుల్స్ డైరీ) :** మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ 82 వ జయంతి వేడుకలను గణపురం మండల కేంద్రంలోని రాజీవ్ గాంధీ విగ్రహం వద్ద కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తాళ్లపల్లి భాస్కర్ రావు ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా భాస్కర్ రావు మాట్లాడుతూ... రాజీవ్ గాంధీ ఆశయాలని, ఆయన జయంతిని సద్భావన దివస్‌గా నిర్వహిస్తున్నామని తెలిపారు. దేశంలో కంప్యూటర్, టెలికాం, ఐటీ రంగాల అభివృద్ధికి రాజీవ్ గాంధీ పునాది వేశారని, నవోదయ విద్యాలయాల ఏర్పాటు, ఓటు హక్కు వయసును 21 నుంచి 18 ఏళ్లకు తగ్గించడం వంటి కీలక నిర్ణయాలు తీసుకున్నారని గుర్తుచేశారు. అనంతరం ప్రజలకు స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కట్కూరి రాధిక శ్రీనివాస్, చోటే మియా, విడిదినేని అశోక్, గాంధీనగర్ సర్పంచ్ ఇంజపెల్లి శ్రీనివాస్, ముత్యాల రాజయ్య, ఉప సర్పంచ్ ఓరుగంటి కృష్ణ, చింతకుంట్ల శ్రీనివాస్, పెండ్యాల వెంకటేష్, దూలం కుమార స్వామి, గుర్రం తిరుపతి, పోతర్ల అశోక్, పసునూటి శంకర్, పోషణ చిన్ని, నేరెళ్ల రాజు, ఎండి పాషా, ఎండి సైదుల్, ఎస్కే జానీ, సమీర్ తదితరులు పాల్గొన్నారు.



## రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు

**చిట్యాల, ఆగస్టు20 (పీపుల్స్ డైరీ) :** మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ 82 వ జయంతి వేడుకలు మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో గురువారం ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి చిట్యాల ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దబ్బెట అనిల్ మాట్లాడుతూ దేశం కోసం ప్రాణాలు త్యాగం చేసిన గాంధీ కుటుంబానికి దేశ ప్రజలు అండగా నిలిచి రాబోయే రోజుల్లో దేశంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి తీసుకువచ్చి రాహుల్ గాంధీ ని ప్రధాని చేసే కొరకు అందరూ కలిసి రావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గుమ్మడి శ్రీదేవి కాంగ్రెస్ పార్టీ నాయకులు చిలుకల రాయకొమురు నైన్ పాక సర్పంచ్ నక్క భాస్కర్ టౌన్ అధ్యక్షులు గంగాధర రవీందర్ యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు అల్లకొండ కుమార్ మాజీ సర్పంచ్ కొక్కుల సదానందం మాజీ ఎంపీటీసీ కట్కూరి పద్మ నరేందర్ గుర్రపు సునీత తిరుపతి బుర్ర లక్ష్మణ్ గౌడ్ వార్డు మెంబర్ శనిగరపు మొగిలి క్యాతం మార్కండేయ అరెపెల్లి నరసింహారాములు గుర్రపు నర్సయ్య దబ్బెట రవి కంచర్ల కిష్టయ్య కొక్కుల రమేష్ కంకణాలు శంకర్ తీగల నాగరాజు పిట్టల సాంబయ్య బుర్ర మల్లేష్ సరిగొమ్ముల సదయ్య యూత్ నాయకులు గుండా దినేష్ ఏకు కిషన్ కట్కూరి సుమన్ తదితరులు పాల్గొన్నారు.



## రాజీవ్ ఆశయాలు కొనసాగించాలి

**కేసముద్రం, ఆగస్టు 20 (పీపుల్స్ డైరీ) :** మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారత మాజీ ప్రధానమంత్రి, భారత రత్న రాజీవ్ గాంధీ 82వ జయంతి వేడుకలను కేసముద్రం మున్సిపాలిటీ మార్కెట్ లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ గంట సంజీవరెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు చిలువేరు సమ్మయ్య గౌడ్ మాట్లాడుతూ... దేశ అభివృద్ధి, పేదల సంక్షేమం, యువతకు అవకాశాల కల్పనలో ఆయన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు.ఆధునిక భారత నిర్మాణంలో ఆయన చూపిన దూరదృష్టి నేటి తరానికి స్ఫూర్తిదాయకమన్నారు. రాజీవ్ గాంధీ ఆశయాలు, సద్భావన, ఐక్యత, యువత సాధికారతను కొనసాగించడమే ఆయనకు నిజమైన నివాళి అని వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షులు అల్లం నాగేశ్వర్ రావు, మున్సిపల్ చైర్‌పర్సన్ సునీత వెంకన్న, ప్యాక్స్ వైస్ చైర్మన్ అంబటి మహేందర్ రెడ్డి, కౌన్సిలర్లు వల్లందాసు ఉమా రవి, సునీత బధ్యనాయక్, రాంబాబు, రడం వెంకన్న, రడం శ్రీనివాస్, తరాల వీరేష్, దామరకొండ ప్రవీణ్, సామల నర్సయ్య, వసంత రావు, ఆరిద్రపు కుమార్, పార్వతి, ప్రభావతి, మండలంలోని అన్ని గ్రామాల సర్పంచులు, ఉప సర్పంచులు, గ్రామ పార్టీ అధ్యక్షులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, యువజన, మహిళా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





## సాంకేతిక భారతానికి పునాదులు వేసిన మహానేత

**కరకగూడెం, ఆగస్టు 20,(పీపుల్స్ డైరీ) :** కరకగూడెం మండల కేంద్రంలో పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు, డీసీసీ అధ్యక్షురాలు శ్రీమతి తోట దేవి ప్రసన్న ఆదేశాల మేరకు మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మండల కాంగ్రెస్ శ్రేణులు మాజీ ప్రధాని, భారతరత్న స్వర్గీయ రాజీవ్ గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా అంబేద్కర్--రాజీవ్ సెంటర్‌లోని రాజీవ్ గాంధీ విగ్రహానికి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్ పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్ మాట్లాడుతూ ఐటీ, టెలికమ్యూనికేషన్ రంగాల్లో అభివృద్ధికి బలమైన పునాదులు వేసి దేశంలో సాంకేతిక విప్లవానికి నాంది పలికారని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యదర్శి యర్ర సురేష్, ఎగ్జిక్యూటివ్ మెంబర్ నాగబండి వెంకటేశ్వర్లు, మాజీ సర్పంచ్ నాయకులు తోలెం నాగేశ్వరరావు, సర్పంచుల సంఘం మండల అధ్యక్షులు చౌలం కేశవరావు, ఉపాధ్యక్షులు కల్తీ విజయ్, సర్పంచులు పోలేబోయిన సుజాత, తోలెం సావిత్రి, ఎర్రం పొట్టయ్య, రాజ సెల్ అధ్యక్షులు జాడి శ్రీను, సీనియర్ నాయకులు నేతాజీ, మండల నాయకులు చందా నాగేశ్వరరావు ,గొగ్గలి రవి, భూక్య రాందాస్, బరపటి వెంకన్న, కరకపల్లి నాగేష్, మైపతి శంకరయ్య, తోలెం కృష్ణ, మహిళా నాయకులు చందా రత్నమ్మ, పూణెం శ్యాం కుమారి, ఉప సర్పంచ్ పూజారి వెంకన్న, మాజీ ఉప సర్పంచ్ కొమరం వెంకటేశ్వర్లు, పార్టీ కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

## సెక్యూరిటీ గార్డ్ కుటుంబానికి పరామర్శ



**చిట్యాల, ఆగస్టు 20(పీపుల్స్ డైరీ) :** మండల కేంద్రంలోని సామాజిక ఆరోగ్య కేంద్రంలో సెక్యూరిటీ గార్డ్‌గా విధులు నిర్వహిస్తున్న సాద స్వామి తల్లి సాధ నరసమ్మ గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాద్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఇటీవల మృతి చెందారు. విషయం తెలుసుకున్న సామాజిక ఆరోగ్య కేంద్రం సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీకాంత్ మండల కేంద్రం సమీప వెంకట్రావుపల్లి సి గ్రామానికి వెళ్లి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ ఈ కష్ట సమయంలో ధైర్యంగా ఉండాలని కోరారు.కార్యక్రమంలో హాస్పటల్ సిబ్బంది పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి మాజీ ఎమ్మెల్యే పరామర్శ



**గణపురం, ఆగస్టు 20 (పీపుల్స్ డైరీ) :** గణపురం మండలంలోని లక్ష్మారెడ్డిపల్లి గ్రామానికి రామిడి రాధమ్మ, మృతి చెందగా విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణా రెడ్డి గురువారం వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం అదే గ్రామానికి చెందిన గ్రామ శాఖ అధ్యక్షుడు ఏడెల్లి మల్లారెడ్డి, కాలుకు గాయం కాగా పరామర్శించారు. అదేవిధంగా కర్కపల్లి గ్రామశాఖ అధ్యక్షులు దేవిశెట్టి రాంనర్సింహా రావు కాలుకి గాయం కాగా పరామర్శించి మనోధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే వెంట మాజీ సొసైటీ చైర్మన్ పోరెడ్డి పూర్ణచంద్రా రెడ్డి, వార్డ్ సభ్యులు వీరగోని గోపి, జక్కుల కొమురయ్య, ఒద్దుల సబిత లక్ష్మారెడ్డి, నాయకులు కంచరకుంట్ల రవీందర్ రెడ్డి, వీసం భరత్ రెడ్డి, మొగిలి శ్రీనివాస్, వీరగోని రవి, అబ్బు కుమార్ రెడ్డి, మార్క వేణుగోపాల్, జన్ను సుమన్ ఉన్నారు.

## బాధిత కుటుంబానికి పరామర్శ




**చిట్యాల, ఆగస్టు 20 (పీపుల్స్ డైరీ) :** మండలంలోని ఏలేటి రామయ్యపల్లి గ్రామానికి చెందిన బీజేపీ బూత్ అధ్యక్షులు బుర్రి తిరుపతి తల్లి బుర్రి కొమురమ్మ గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ వరంగల్ ఎంజీఎం ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న బీజేపీ చిట్యాల మండల అధ్యక్షుడు బుర్ర వెంకటేష్ గౌడ్ గురువారం ఏలేటి రామయ్యపల్లి గ్రామానికి వెళ్లి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ ఈ కష్ట సమయంలో ధైర్యంగా ఉండాలని కోరారు. మృతురాలి ఆత్మకు శాంతి చేకూరాలని కుటుంబ సభ్యులకు భగవంతుడు మనోధైర్యాన్ని ప్రసాదించాలని ప్రార్థించారు.

## శాయంపేటలో ఎక్స్ రే టీబి శిబిరం



**శాయంపేట, ఆగస్టు 20 (పీపుల్స్ డైరీ) :** టీబీ ముక్ భారత అభియాన్ ఫేజ్ 2 లో భాగంగా గురువారం శాయంపేట గ్రామ పంచాయతిలో ఎక్స్ - రే స్క్రీనింగ్, టిబి శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య వైద్య కేంద్రం వైద్యులు డాక్టర్ సాయి కృష్ణ మాట్లాడుతూ దీనిలో పద్నాలుగు సంవత్సరాల పైబడిన పిల్లల నుండి అధిక అనారోగ్యానికి ప్రమాదంలో ఉన్న మద్యపానం, పొగతాగడం ,వృద్ధులు, హెచ్ ఐ వి, శరీర ద్రవ్యరాశి సూచిక 18 కంటే తక్కువ(బి ఎం ఐ), వృద్ధులు, టిబి కాంటాక్ట్ వారికి ఎక్స్ - రే , తెమడ పరీక్షలు, టిబి పై అవగాహన కల్పించామన్నారు.మొత్తం 82 మంది కి ఎక్స్ - రే తీసినట్లు తెలిపారు.ఈ కార్యక్రమం లో ముఖ్య అతిధి గా గ్రామ సర్పంచ్ ఉమా రవిపాల్, జిల్లా టీబీ వైద్యాధికారి డా. ప్రదీప్ రెడ్డి , మెడికల్ ఆఫీసర్ డా. సాయికృష్ణ, పిడి ఎంవో డా.అభినందన్ , టిబి స్టాఫ్ సీనియర్ ట్రీట్మెంట్ సూపర్ వైజర్ శ్రీనివాస్,శోభ ,సంపత్ ,నోడల్ అధికారి చలపతి రావు , సూపర్ వైజర్ సీతారాం నాయక్, సబ్ సెంటర్ లాబ్ టెక్నీషియన్ కృష్ణ , రేడియో గ్రాఫర్ లు మహేష్, సదానందం , ఎ న్ ఎమ్ లు,ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

## నిందితులను కఠినంగా శిక్షించాలి : మల్లయ్య



**చిట్యాల,ఆగస్టు20 (పీపుల్స్ డైరీ) :** భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న ఆర్బి న్యూస్ ఛానల్ చిట్యాల మండల రిపోర్టర్ పుల్ల రవితేజను అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర వివిధ మండలాల నాయకులు ధర్మ సమాజ్ పార్టీ జిల్లా నాయకులు గురువారం పరామర్శించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ పుల్ల మల్లయ్య ధర్మ సమాజ్ పార్టీ జిల్లా నాయకులు పుల్ల అశోక్ లు మాట్లాడుతూ నిందితులను కఠినంగా శిక్షించాలని రిపోర్టర్ రవితేజ కుటుంబానికి న్యాయం చేయాలన్నారు. రిపోర్టర్ ఇంటిపై దాడి చేసి ఇంట్లోని వస్తువులను ధ్వంసం చేసి మహిళలను మెడబట్టి గెంటితివేసి బెదిరించడం ఇంత దుర్మార్గమైన పని మరెక్కడా లేదని మండిపడ్డారు. ఇంత దుర్మార్గమైన సంఘటనను అంబేద్కర్ యువజన సంఘం తీవ్రంగా ఖండిస్తుందని తెలిపారు. దళితుల ఆత్మ గౌరవాన్ని కించపరచడం సరైనది కాదు అన్నారు. ఈ జిల్లాలో ఏ దళిత విలేకరిపై దాడి జరగలేదు ఇలా దాడి చేయడం ఇది మొదటిసారి అని ఇలాంటి దాడులు చేయడం అనేది దుర్మార్గమైన చర్య అని భవిష్యత్తులో ఇలాంటి దాడులు చేయకుండా ఉండాలంటే దోషులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ డిమాండ్ చేస్తున్నాం అన్నారు. లేనియెడల దళితులతో కలిసి అన్ని సంఘాలతో వివిధ రాజకీయ రాజకీయ పార్టీల నాయకులతో మేధావులతో దశలవారీగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షులు జన్నే యుగేందర్ నాయకులు గురుకుంట్ల కిరణ్ పుల్యాల సురేష్ టేకుమట్ల మండల అధ్యక్షులు మారపల్లి కొమురయ్య ఘన్పూర్ మండల అధ్యక్షులు శనిగరపు రాజేందర్‌లు పాల్గొన్నారు.

## హరితహారంలో మొక్కలు నాటిన మున్సిపల్ చైర్‌పర్సన్



ఇల్లందు (భద్రాద్రి కొత్తగూ డెం) ఆగస్టు 20 (పీపుల్స్ డైరీ) హరితహారం కార్యక్రమంలో భాగంగా ఇల్లందు మున్సిపాలిటీ పరిధిలోని 1వ వార్డులో ప్రభుత్వ యూపీఎస్ పాఠశాల ఆవరణలో గురువారం మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన మున్సిపల్ చైర్‌పర్సన్ దొడ్డ కిరణ్ మిత్ర మొక్కలు నాటి, విద్యార్థులతో కలిసి పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ చెట్లు లేకుండా మానవ మనుగడ సాధ్యం కాదన్నారు. మొక్కలు పెంచడం వల్ల వర్షాలు సమృద్ధిగా కురవడంతో పాటు కాలుష్యం తగ్గుతుందని తెలిపారు. చెట్లు కార్బన్ డైఆక్సైడ్‌ను గ్రహించి ప్రాణవాయువైన ఆక్సిజన్‌ను విడుదల చేస్తాయని వివరించారు. ప్రతి ఒక్కరూ ఒక మొక్కను నాటి, దానిని తమ బిడ్డలా సంరక్షించాలని పిలుపునిచ్చారు. విద్యార్థులు చిన్ననాటి నుంచే పర్యావరణ పరిరక్షణపై ఆసక్తి పెంచుకోవాలని సూచించారు. మున్సిపల్ కమిషనర్ సందీప్ మాట్లాడుతూ ఇల్లందు పట్టణాన్ని హరిత పట్టణంగా తీర్చిదిద్దేందుకు మున్సిపల్ శాఖ కృషి చేస్తోందన్నారు. కార్యక్రమంలో 22వ వార్డు కౌన్సిలర్ కోర్లపాటి శివ కిరణ్, 1వ వార్డు కౌన్సిలర్ సైదా మియా, పట్టణ మహిళా అధ్యక్షురాలు స్వరూప, మున్సిపల్ ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ అతహర్, పాఠశాల ఉపాధ్యాయులు జి.భాగ్యరాజు, వినోద, మల్లేశ్వరి, కాంగ్రెస్ నాయకులు సుదర్శన్ కోరి, సతీష్, విద్యార్థులు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

# 'భూ భారతి'యే మా ప్రభుత్వానికి రెఫరెండమ్!

## రాబోయే ఎన్నికల్లో మా పనితీరుకు ఇదే ప్రామాణికం: బేతుపల్లి సభలో మంత్రి పొంగులేటి



**ఖమ్మం, ఆగస్టు 20 (పీపుల్స్ డైరీ) :** "ఈ ప్రజా ప్రభుత్వంలో మేము ప్రవేశపెట్టిన 'భూ భారతి' చట్టం అమలే రాబోయే ఎన్నికల్లో మా ప్రభుత్వ పనితీరుకు రెఫరెండమ్. చట్టం తెచ్చేనాడే ఈ మాట చెప్పాం.. ఈ రోజుకీ అదే మాట మీద నిలబడుతున్నాం. ప్రజల తీర్పు దగ్గరకు పోయినప్పుడు మీకు ఫలితాలు ఏంటో గతంలో చూపించాం.. భవిష్యత్తులోనూ అవే ఫలితాలు పునరావృతం అవుతాయి" అని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి స్పష్టం చేశారు. ఖమ్మం జిల్లా సత్తుపల్లి నియోజకవర్గ పరిధిలోని బేతుపల్లి రెవెన్యూ గ్రామంలో భూ రీ సర్వే రైతులతో గురువారం నిర్వహించిన ముఖాముఖి- అవగాహన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.

### భూమిపై రైతన్నకు ఉన్నది ఎమోషనల్ బాండింగ్...

"భూమి అనేది కేవలం మన్ను కాదు.. అది రైతన్నకు గుండెకాయ లాంటి ఎమోషనల్ బాండ్. గత ప్రభుత్వంలో ధరణి పేరుతో తీవ్ర అవకతవకలు జరిగాయి. సాగులో ఉన్న పేద రైతుకు పాస్ పుస్తకాలు రాకపోగా, సెంట్ భూమి లేని భోగస్ వ్యక్తులకు పదుల ఎకరాల రికార్డులు సృష్టించి బ్యాంకులు, రైతుబంధు సొమ్ము దోచుకున్నారు" అని మంత్రి ధ్వజమెత్తారు. నాగార్జునసాగర్ పైలట్ ప్రాజెక్టులో సర్వే చేయగా వేలాది ఎకరాల భోగస్ భూములు బయటపడ్డాయని, అందుకే ఇప్పుడు బేతుపల్లితో పాటు రాష్ట్రవ్యాప్తం గా శాస్త్రీయ రోవర్ టెక్నాలజీతో సర్వే చేపడుతున్నామని వివరించారు.

### అబాదీ ఆస్తులకు పక్కా సర్వే -- టైటిల్స్ పంపిణీ...

ప్రతి జిల్లాలో తొలివిడతగా 70 గ్రామాలను ఎంపిక చేసి, రాబోయే ఏడాదిన్నర వ్యవధిలో రాష్ట్రవ్యాప్తంగా వ్యవసాయ భూములతో పాటు నివాస ప్రాంతాల (అబాదీ) భూములను కోఆర్డినేట్స్, మ్యాప్‌లతో సహా సర్వే చేస్తామన్నారు. ప్రతి రైతుకూ డిజిటల్ కోఆర్డినేషన్ మ్యాప్‌తో కూడిన పక్కా హక్కుల టైటిల్ డీడ్ ఇస్తామని పేర్కొన్నారు.

### 22ఏ అక్రమాలపై 'సిట్' బాణం...

ప్రతిపక్షాల విమర్శలపై స్పందిస్తూ మంత్రి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. "గతంలో చట్టం తెచ్చి 3 ఏళ్లు రూల్స్ చేయలేని వాళ్లు.. ఈ రోజు మూడో నెలలోనే నిబంధనలు తెచ్చిన ప్రజా ప్రభుత్వాన్ని చూసి కారుకూతలు కూస్తున్నారు. 22ఏ ప్రొహిబిటెడ్ లిస్ట్ పేరుతో అమాయక ప్రజలను కవచంగా పెట్టుకుని, తెరచాటున వేలాది ఎకరాల అక్రమ ఆస్తులను రెగ్యులరైజ్ చేసుకోవాలని పగటి కలలు కంటున్నారు. ఈ ప్రభుత్వంలో మీ పప్పులు ఉడకవు. ప్రజల సొమ్ము తింటే వంటపట్టదు. ఇందుకోసం ఇప్పటికే 'సిట్' వేశాం.. ముక్కు పిండి వసూలు చేస్తాం" అని హెచ్చరించారు.

### రాష్ట్రమంతటా స్వయంగా నేనే వస్తా!...

కరీంనగర్, నిజామాబాద్ సహా ప్రతి జిల్లాకూ రెవెన్యూ మంత్రిగా స్వయంగా వెళ్లి రైతులతో ప్రత్యక్షంగా మాట్లాడి, అక్రాస్ ది టేబుల్ సమస్యలను పరిష్కరిస్తానని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, అడిషనల్ కలెక్టర్, స్థానిక శాసనసభ్యురాలు మట్టా రాగమయి దయానంద్, ప్రజాప్రతినిధులు, రెవెన్యూ అధికారులు, రైతు సోదరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ ఉద్యోగ సంఘాల ధర్నాను విజయవంతం చేయండి

### పిఆర్సీ ప్రకటన వచ్చేవరకు నల్ల బ్యాడ్జీలతో నిరసన- టీఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి డిఎస్. నాగేశ్వరరావు





**ఏన్కూర్, ఆగస్టు 20 (పీపుల్స్ డైరీ) :** ఈనెల 27వ తేదీన ఉద్యోగ,ఉపాధ్యాయ సంఘాల టీజీ జెఏసి ఆధ్వర్యంలో ఖమ్మం జిల్లా కలెక్టరేట్ ముందు చేపడుతున్న మహా ధర్నాను విజయవంతం చేయాలని టీఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి డిఎస్. నాగేశ్వరరావు కోరారు. ఏన్కూరు మండలంలోని తిమ్మా రావుపేట,బురద రాఘవాపురం, ఏన్కూర్ కాంప్లెక్స్ సమావే శంలో మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బి.రామ్ చంద్, మూడ్ పుల్లయ్య, పిఆర్టియు నాయకులు బత్తుల వెంకటేశ్వర్లు, టిజిటిటిఎఫ్ నాయకులు హతీరామ్, తఫాస్ సంఘ నాయకులు బి.సేవియా టిజీటిఎఫ్ నాయకులు నరసయ్య అధ్యక్షతన జరిగిన వివిధ కార్యక్రమంలో పాల్గొని ఉపాధ్యాయుల ఉద్దేశించి టీజీ జెఏసి నాయకులు మాట్లాడారు. సమస్యల పరిష్కారం కోసం టీజీ జెఏసి నాయకత్వంలో పోరాటాలకు పిలుపును ఇచ్చినందున పోరాట కార్యాచరణను విజయవంతం చేయాలని తెలియజేశారు. జూన్ రెండున ఉపాధ్యాయ, ఉద్యోగుల సమస్యలను పరిష్కరిస్తామని సీఎం రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారని గుర్తు చేశారు. రెండు నెలలు గడిచిన ప్రధాన డిమాండ్లు పరిష్కా రం కాలేదన్నారు. ఉద్యోగుల ఆరోగ్య పథకం ఈహెచ్‌ఎస్ సక్రమంగా అమలు కాకపోవడంతో ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఈహెచ్‌ఎస్‌ను సమర్ధవంతంగా అమలు చేయాలని, రెండవ పిఆర్సీ నివేదికను వెంటనే ప్రకటించి అమలు చేయాలని, ఆరు పెండింగ్ డీఏలను తక్షణమే విడుదల చేయాలని, సిపిఎస్ ను రద్దు చేసి ఓపిఎస్ విధానాన్ని అమలు చేయాలని, 2004 సెప్టెంబరు ఒకటో తేదీకి ముందు విడుదలైన నోటిఫికేషన్ల ద్వారా నియమితులైన వారికి ఓపిఎస్ అమలు చేయాలని కోరారు. విద్యాశాఖలో రేషలైజేషన్‌కు సంబంధించిన జీవో 25ను సవరించాలని, టీచర్ల ఏకీకృత సర్వీస్ రూల్స్ రూపొందించి అమలు చేయాలని, టీచర్ల బదిలీలు, పదోన్నతుల షెడ్యూ ల్ విడుదల చేయాలని, గిరిజన సంక్షేమ శాఖలో పనిచేస్తున్న ఉపాధ్యాయుల పండిట్స్ పిఈటీ పోస్టులను అప్గ్రేడ్ చేస్తూ పదోన్నతులు కల్పించాలని, సిఆర్ టి ల సర్వీసును క్రమబద్ధీక రించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆగస్టు 27న జిల్లా కేంద్రాల్లో ధర్నాలు, సెప్టెంబర్ 1 వ తేదీన విద్రోహ దినం నల్లబ్యాడ్జీలతో నిరసన, సెప్టెంబర్ 10వ తేదీన హైదరాబాద్ లో మహాధర్న చేపడుతున్నట్లు తెలియజేశారు. అప్పటికి ప్రభుత్వం దిగి రాకపోతే భవిష్యత్ కార్యాచరణను ప్రకటిస్తామని తెలియజేశారు. కార్యక్రమంలో తిమ్మారావుపేట కాంప్లెక్స్ హెచ్ఎం రహీం బీ, ఏన్కూర్ కాంప్లెక్స్ హెచ్ఎం వాసవి దేవి, బురద రాఘవాపురం హెచ్ఎం సుజాత, ఉపాధ్యాయులు శ్రీదేవి,సింగ్య,రమేష్, శంకర్రావు,పుల్లయ్య, రామారావు, రాఘవరావు, బి.నాగేశ్వరరావు, బి. నరసింహారావు, రవిలాల్, వెంకట నరసయ్య, రవికిరణ్, నరసింహారావు, సునీత, కుమారస్వామి, హీరాలాల్, భగవాన్ దాస్, శశికళ సునీత సోనాబాయి, వేణు, రమేష్, నరసింహారావు, ఝాన్సీ, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి తుమ్మల చిత్రపటానికి క్షీరాభిషేకం..

### ఖానాపురం పండ్ల మార్కెట్ యార్డుకు రూ.17.72 కోట్లు నిధులు మంజూరు



**ఖమ్మం, ఆగస్టు 21 (పీపుల్స్ డైరీ) :** ఖానాపురం ఇంటిగ్రేటెడ్ ఫ్రూట్ మార్కెట్ యార్డు అభివృద్ధికి రూ.17.72 కోట్ల నిధులు మంజూరు చేయించిన రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు పండ్ల వ్యాపారులు కృతజ్ఞతలు తెలిపారు. ఖానాపురం హవేలీలోని మార్కెట్ యార్డు వద్ద నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఏఎంసీ చైర్మన్ హనుమంత రావు, కాంగ్రెస్ నాయకుడు మహమ్మద్ అశ్రీఫ్ మాట్లాడుతూ మంత్రి ప్రత్యేక చొరవతో నిలిచిపోయిన మార్కెట్ యార్డు పనులు తిరిగి ఊపందుకున్నాయని తెలిపారు. అనంతరం ఫ్రూట్ మర్చంట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంత్రి తుమ్మల చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహించారు. గతంలో మార్కెట్ యార్డు నిర్మాణ పనులు మధ్యలో నిలిచిపోవడంతో పండ్ల వ్యాపారులు రోడ్లపైనే వ్యాపారాలు నిర్వహిస్తూ తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని అసోసియేషన్ అధ్యక్షుడు షేక్ జానిమియా, కార్యదర్శి ఏటుకూరి శ్రీనివాసరావు, గౌరవ అధ్యక్షుడు గరగ శ్రీనివాస్ తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు అబ్దుల్ నబీ, సహాయ కార్యదర్శి ఎన్. వెంకటేశ్వర రావు, కోశాధికారి ఉస్మాన్, గౌరవ సలహాదారులు అన్నపు మల్లికార్జున్, ఖాసీం, కరీం తదితరులు పాల్గొన్నారు..

## ఐఎఫ్‌టీయూ జిల్లా సదస్సును జయప్రదం చేయాలి



**ఇల్లందు (భద్రాద్రి కొత్తగూడెం) ఆగస్టు 20 (పీపుల్స్ డైరీ) :** కార్మికుల సమస్యల పరిష్కారం కోసం సెప్టెంబర్ 1న కొత్తగూడెంలో ఐఎఫ్‌టీయూ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించనున్న జిల్లా సదస్సు, ప్రదర్శనను విజయవంతం చేయాలని కోరుతూ గురువారం ఇల్లందు మండలంలో విస్తృత ప్రచారం నిర్వహించారు. బాలాజీనగర్, బొజ్జాయిగూడెం, మిట్టపల్లి గ్రామపంచాయతీ కార్మికుల వద్ద, ఇల్లందు డీబ్లాక్‌లో లారీ డ్రైవర్ల వద్ద, బస్టాండ్ సెంటర్‌లోని ఆటో కార్మికుల అడ్డా వద్ద సదస్సుకు సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఐఎఫ్‌టీయూ జిల్లా అధ్యక్షుడు కొక్కు సారంగపాణి, తెలంగాణ ఆటో అండ్ మోటార్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు తోడేటి నాగేశ్వరరావు, ఎం.డి. రాసుద్దిన్ మాట్లాడుతూ ఆటో, మోటార్ కార్మికుల కోసం ప్రత్యేక సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఐఎఫ్‌టీయూ ఇల్లందు ఏరియా కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు రావూరి ఉపేందర్‌రావు, డి. మోహన్‌రావుతో పాటు నాయకులు పల్లి సుధాకర్, భూక్య తిరుపతి, ఎలక రాధాకృష్ణ, వెంకన్న, కాంపాటి కిరణ్, గబ్బి, రాజు తదితరులు పాల్గొన్నారు.

## 22 నుంచి ఇండ్ల స్థలాల కోసం టీడబ్ల్యూజేఎఫ్ పాదయాత్ర

- జర్నలిస్టు అమరుడు షోయబుల్లా ఖాన్ వర్ధంతి రోజున ఆయన స్వస్థలం సుబ్లేడు నుంచి ప్రారంభం
- తొలిరోజు తిరుమలాయపాలెం, కూసుమంచి, నేలకొండపల్లి, ఖమ్మం రూరల్ మండల కేంద్రాల్లో పర్యటన
- జిల్లాలోని అన్ని నియోజకవర్గాల మండల కేంద్రాల్లో సాగనున్న యాత్ర
- అన్ని మండలాల్లోని తహశీల్దారులకు వినతిపత్రాలు
- ఏ రాజకీయ పార్టీకి, ప్రభుత్వాలకు ఈ యాత్ర వ్యతిరేకం కాదు
- జర్నలిస్టులకు ఇచ్చిన హామీని నిలుపుకోవాలని డిమాండ్
- విలేకరుల సమావేశంలో టీడబ్ల్యూజేఎఫ్ ఖమ్మం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఖదీర్, శ్రీనివాసరెడ్డి




**ఖమ్మం, ఆగస్టు 20 (పీపుల్స్ డైరీ) :** జర్నలిస్టుల ఇండ్ల స్థలాల సాధన కోసం తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్- హెచ్ 2843), ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఈనెల 22 నుంచి పాదయాత్ర చేపడుతున్నట్లు ఆ సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సయ్యద్ ఖదీర్, కొత్తపల్లి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. నైజాం ప్రభువుకు వ్యతిరేకంగా పోరాడి అమరుడైన జర్నలిస్టు షోయబుల్లాఖాన్ వర్ధంతి రోజున ఆయన స్వస్థలం తిరుమలాయపాలెం మండలం సుబ్లేడ్ గ్రామంలోని విగ్రహం వద్ద నుంచి యాత్ర ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. ఈ యాత్ర ఏ రాజకీయ పార్టీకి, ప్రభుత్వానికి కానీ వ్యతిరేకం కాదని పేర్కొన్నారు. కేవలం జర్నలిస్టులకు ప్రభుత్వాలు ఇచ్చిన హామీని గుర్తు చేయటం కోసమే అన్నారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఖదీర్, శ్రీనివాసరెడ్డి మాట్లాడారు. ఖమ్మం జిల్లాలోని అన్ని మండల కేంద్రాలలో సాగే ఈ పాదయాత్రను విజయవంతం చేయాల్సిందిగా జర్నలిస్టులకు పిలుపునిచ్చారు. యాత్రలో భాగంగా అన్ని మండల కేంద్రాల్లోని తహశీల్దార్లకు వినతి పత్రాలు ఇవ్వనున్నట్లు తెలిపారు. చాలీచాలని వేతనాలు, ఆర్థిక ఇబ్బందుల నడుమ అద్దెలు చెల్లించలేని దయనీయ స్థితిలో ఉన్న జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇచ్చి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. గత, ప్రస్తుత ప్రభుత్వాలు జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇస్తామన్న హామీ ఆచరణకు నోచుకోలేదని అన్నారు. ఆ హామీని గుర్తుచేయడం కోసమే ఈ పాదయాత్ర అని, ఇదీ ప్రభుత్వాలు, రాజకీయ పార్టీలకు వ్యతిరేకం కాదని స్పష్టం చేశారు. ఈ పాదయాత్రను రాజకీయం చేయా లని కొందరు చూస్తుండటంపై మండిపడ్డారు. యూనియన్ లు, రాజకీయాలకు అతీతంగా సాగే ఈ పాదయాత్రకు పార్టీలు, ప్రజా సంఘాల నేతలతో పాటు ప్రజాప్రతినిధులు స్వచ్ఛందంగా మద్దతు ఇవ్వాల్సిందిగా కోరారు. జర్నలిస్టులు కూడా యూనియన్ లకు అతీతంగా తరలివచ్చి పాదయాత్రను విజయవంతం చేయాల్సిందిగా పిలుపునిచ్చారు. ఖమ్మం జిల్లా వ్యాప్తంగా 15 రోజులపాటు ఈ పాదయాత్ర సాగుతుందని పేర్కొన్నారు. తొలిరోజు పాదయాత్రలో భాగంగా తిరుమలాయపాలెం మండలం సుబ్లేడ్ గ్రామంలోని షోయబుల్లాఖాన్ విగ్రహం వద్ద నుంచి ఈ యాత్రను ప్రారంభించి నేరుగా మండల కేంద్రానికి చేరుకుంటుందని, అక్కడి నుంచి కూసుమంచి, నేలకొండపల్లి, ఖమ్మం రూరల్ మండల కేంద్రాల్లో యాత్ర నిర్వహిస్తామని, ఆయా ప్రాంతాల్లోని తహశీల్దారులకు వినతిపత్రాలు ఇస్తామన్నారు. మండల కేంద్రాల్లోని సెంటర్లలో జర్నలిస్టు మిత్రులతో సభలు నిర్వహిస్తామన్నారు. ఈ విలేకరుల సమావేశంలో ఖమ్మం ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు దగ్గుబాటి మాధవరావు, స్టేట్ ఈసీ మెంబర్ చక్రవర్తి, సీనియర్ జర్నలిస్టు నాగేందర్ రెడ్డి, టీబీజేఏ జిల్లా అధ్యక్షులు ఆవుల శ్రీనివాస్, జిల్లా కమిటీ సభ్యులు జానీపాషా, ఖమ్మం నియోజకవర్గ కార్యదర్శి గరిడేపల్లి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## చిట్యాలలో రిపోర్టర్‌పై దాడి కేసు

### నలుగురు నిందితుల అరెస్ట్ - డీఎస్పీ ఏ సంపత్ రావు




**చిట్యాల, ఆగస్టు 20 (పీపుల్స్ డైరీ) :** చిట్యాలకు చెందిన ఆర్‌బీ న్యూస్ రిపోర్టర్ పుల్ల రవీందర్ అలియాస్ రవితేజపై ఇంట్లోకి చొరబడి దాడి చేసి ఇంటి సామాగ్రి ధ్వంసం చేసిన కేసులో నలుగు రు నిందితులను పోలీసులు గురువారం అరెస్ట్ చేశారు. కైలాపూర్ గ్రామ శివారులో నిందితులను అదుపులోకి తీసుకుని దాడికి ఉపయోగించిన ఒక స్విఫ్ట్ కారును స్వాధీనం చేసుకున్నట్లు భూపాల పల్లి డీఎస్పీ ఏ.సంపత్‌రావు వివరాలు వెల్లడించారు. అనంతరం నిందితులను న్యాయమూర్తి ఎదుట ప్రవేశపెట్టి పరకాల జైలుకు తర లించారు. డిఎస్పి తెలిపిన ఘటన పూర్వాపరాలు ఇలా ఉన్నాయి. చింతకుంటరామయ్యపల్లి గ్రామానికి చెందిన బొజ్జం వేణుకు అబ్బెంగుల రాజయ్యకు మధ్య నవాబుపేట శివారులోని భూమికి సంబంధించి వివాదం నడుస్తోంది. ఈ వివాదంపై రిపోర్టర్ రవీందర్ కథనాలు ప్రసారం చేస్తూ సోషల్ మీడియా గ్రూపులలో ప్రచారం చేస్తున్నాడనే కక్షతో వేణు అతనిపై పగ పెంచుకున్నాడు. ఈ క్రమంలో ఆగస్టు 17న భూపాలపల్లిలోని మెడికల్ కాలేజీ సమీపంలో జరిగిన ఒక వెంచర్ ప్రారంభోత్సవం అనంతరం బొజ్జం వేణు తన స్నేహితులతో కలిసి మందు పార్టీ చేసుకొని రిపోర్టర్‌పై దాడి చేసేందుకు పథకం వేశాడు. అదే రోజు రాత్రి వేణు తన మేనమామ మెంగని నటరాజ్‌ను కలుపుకుని మరో రెండు కార్లలో మొత్తం ఎనిమిది మంది నిందితులతో కలిసి చిట్యాలలోని రవీందర్ ఇంటికి చేరుకున్నారు. రవీందర్ తలుపు తీయగానే ఇంట్లోకి చొరబడి విచక్షణారహితంగా కొట్టి గొంతు నులిమి తలను గోడకేసి కొట్టడంతో అతను స్పృహతప్పి పడిపోయాడు. అడ్డుకోబోయిన అతని భార్యను బెదిరించి ఇంట్లోని టీవీ ఫ్రిజ్ గ్యాస్ స్టవ్ మరి కొన్ని వస్తువులు ధ్వంసం చేసి అక్కడి నుంచి పారిపోయారు. దాడి అనంతరం పరారీలో ఉంటూ వివిధ ప్రాంతాల్లో తప్పించుకు తిరుగుతున్న ఈ నిందితులను చిట్యాల ఎస్సై సిబ్బందితో కలిసి అదుపులోకి తీసుకుని పరకాల జైలుకు తరలించారు. ఈ కేసులో పరారీలో ఉన్న మిగిలిన నిందితులైన మధువంశీ మహేష్ రాజేష్ ప్రశాంత్ ఆరిఫ్‌ల కోసం దర్యాప్తు కొనసాగుతోందని డీఎస్పీ తెలిపారు. చట్టాన్ని చేతుల్లోకి తీసుకుని భౌతిక దాడులకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. ఈ సమావేశంలో చిట్యాల సీఐ డి మల్లేష్ చిట్యాల ఎస్ఐ పోచంపల్లి సతీష్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.


EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY **KONDAPARTHI KIRAN,** PRINTED AT RATNA GRAPHICS, 2-3-703/7, THIRUMALA NAGAR COLONY, OPP : POLICE LINE, AMBERPET, HYDERABAD, TELANGANA - 500013, PUBLISHED AT H.NO. 3-4-396, NEW RAYAPURA, HANAMKONDA, WARANGAL, TELANGANA - 506001.
**EDITOR : KONDAPARTHI KIRAN.RNI NO: TEL/TEL/2009/28544, CELL:9493019044,** e-mail : peoplesdairydaily@gmail.com